

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 19 జులై 2025

పేజీలు 13


# శ్రద్ధాంజలి



## శ్రీమతి పులివర్తి లక్ష్మీభారతి గారు

W/o Late పులివర్తి నాగరాజు నాయుడు గారు

మా తల్లిగారైన పులివర్తి లక్ష్మీభారతి గారు 18-07-2025వ తేది శుక్రవారం ఉ॥7.30 ని॥లకు స్వర్గస్థులైనారు. తదుపరి 19-07-2025వ తేది శనివారం మ॥ 2.30 ని॥లకు మా స్వగ్రామం పాకాల మండలం, ఆదేనపల్లి పంచాయతీ, పులివర్తివారిపల్లెలో అంత్యక్రియలు జరుగును.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

ఇట్లు

**పులివర్తి నాని**

చంద్రగిరి ఎమ్మెల్యే

చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి మాతృవియోగం

వివరాలు 8లో

## భక్తి శ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆషాఢ మాసంలో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక పొన్నియమ్మన్ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, తెలుగు దేశం నాయకులు సీకే బాబు సతీమణి సికెలావణ్య ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి భక్తులకు పసుపు కుంకుమలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## బాబు షూరిటీ...మోసం గ్యారంటీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** చంద్రబాబు అంటే మోసం, వంచన, దగా అని మాజీ శాసన సభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య అన్నారు. వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పెళ్లకూరు మండలంలోని వైసీపీ కార్యాలయం నందు మాజీ ఎన్.డి.సి.సి.బి ఛైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలోను నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడం, బూటకపు హామీలు ఇవ్వడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. 2014, 2024 ఎన్నికల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని లేదంటే 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని మొండి చేయి చూపారని గుర్తుచేసారు.ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న ఈ పెద్ద మనిషి నేటికీ 4 ఉద్యోగాలు కూడ ఇవ్వలేదన్నారు. వై.యస్ రాజశేఖర్ రెడ్డి, వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కాలంలో వచ్చిన పరిశ్రమలు చంద్ర బాబు రిబ్బన్ కటింగ్ చేసి తానే తెచ్చానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటుని విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ. రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం,మాజీ జడ్పీటీసీ సభ్యులు గుణిశెట్టి వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు కరణం రఘు నాయుడు,యువ నాయకులు ఓడూరు వినోద్ రెడ్డి,నాయకులు చింతకాని మదన్ మోహన్ నాయుడు, ఎల్లు మోహన్,సాగి జితేంద్ర,బండి బాలు,అట్ల గోపాల్, అట్ల కృష్ణయ్య, శ్రీపురం మునిరాజ పాల్గొన్నారు.



## ఒడ్డువంక ఎస్టీ కాలనీలో సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు ఎస్ టి కాలనీలలో షెడ్యూల్డ్ తెగల వారికి కావలసిన సౌకర్యాలను గుర్తించడములో భాగంగా ఈ శుక్ర వారం శివరామపురం గ్రామ పంచాయతీ లో గల ఒడ్డువంక గ్రామంలో ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పర్యటించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల మేరకు షెడ్యూల్డ్ తెగల కాలనీలో నివసిస్తున్న వారికి వ్యక్తిగత మరియు సామాజిక అవసరములను గుర్తించుట కొరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒడ్డువంక గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సర్వే తీరును పరిశీలించారు. ప్రజలకు అవసరమైన వ్యక్తిగత అవసరములైన రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫించనులు, హౌసింగ్ తదితర పథకాలకు అర్హులైన వారి జాబితా పంపబడునని మరియు ఎస్‌టి కాలనీకి అవసరమైన రోడ్డు, త్రాగునీరు మంజూరుకు ప్రణాళికలు తయారు చేసి ఉన్నత అధికారులకు పంపుతామన్నారు. షెడ్యూల్డ్ తెగల కాలనీలలో జరుగుతున్న ఈ సర్వేకు సహకరించ వలసినదిగా కోరారు. ఎస్ టి జనాభా అధికముగా వున్న ఇతర ప్రాంతములలో కూడా సర్వే నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆనంద రెడ్డి, యశోధ భాస్కర్, శేఖర్, ప్రకాష్, సూరి, బాలకృష్ణ, శివ, పంచాయతీ కార్యదర్శి గిరి బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళ వర్సిటీని సందర్శించిన తైవాన్ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఇంపాక్ట్ హబ్ మహిళా వర్సిటీ కుదుర్చుకున్న పరస్పర ఒప్పందంలో భాగంగా మూడు నెలలు ఇంటర్ షిప్‌కు మిస్టర్‌చుంగ్ చియా హ్సువాన్, మిస్టర్ హువాంగ్ చెన్‌కై, మిస్.యుయి అకియామా నేషనల్ తైవాన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు శుక్రవారం శ్రీపద్మావతి వర్సిటీని సందర్శించారు. ఇందులో భాగంగా వర్సిటీని నాలుగు రోజులు పాటు వివిధ విభాగాలు, ఇంక్యుబేసిన్ సెంటర్స్‌ను వారు సందర్శించనున్నారు. ఈ మేరకు శుక్రవారం మహిళా వర్సిటీకి విచ్చేసిన తైవాన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు విసి ప్రొఫెసర్ మీడుమని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వర్సిటీలోని వివిధ విభాగాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, విద్యావేత్తలు, వివిధ క్లబ్‌లు వివిధ విద్యార్థుల మద్దతు వ్యవస్థల గురించి విద్యార్థులు వారికి వివరించి వారి నుంచి తెలుసుకున్నారు. నేడు శ్రీకాళ హస్తి పర్యటించి కలంకారి కళ గురించి, వాటి ద్వారా ఉపాధి గురించి తెలుసుకోనున్నారు. భారతదేశం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో చాలా వేగంగా పురోగతి చెందుతుండటం వల్లన ఇక్కడ ఉన్నటువంటి ఉత్తమ అభ్యాసాలను తెలుసుకొని వాటిని తైవాన్ దేశంలో అమలుపరిచేందుకు ప్రణాళికలను తయారు చేసుకోనున్నారు. అనంతరం విసి ఉమ, రిజిస్టర్ ఎన్ రజిని తైవాన్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్‌ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్.పి.విజయ లక్ష్మి, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్.ఆర్.ఉషా పాల్గొన్నారు.




## నేడు తిరుపతి జిల్లాలో పర్యటించనున్న సీఎం : కలెక్టర్





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నేడు ఉదయం 10.15 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి 11.00 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం 11:30 గంటలకు తూకివాకం వద్ద గల ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12:15 గంటలకు కపిలేశ్వరస్వామి వారిని దర్శించుకుని అక్కడే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర వాటా దారులతో ఇంటర్ ఆక్ట్ అవుతారన్నారు. ఈ కార్యక్రమ అనంతరం మధ్యాహ్నం 01: 15 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం 02.00 గంటల నుండి 3.45 గంటల వరకు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారని, సాయంత్రం 04.00 గంటలకు కంచి కామకోటి పీఠం కు చేరుకుని కంచి ఆచార్యులతో ఇంట్రాక్ట్ అవుతారని తెలిపారు. సాయంత్రం 04.30 గంటలకు కంచి కామకోటి పీఠం నుండి బయలుదేరి 05.00 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకొని విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారని ఆయన పై ప్రకటనలో తెలిపారు.

## వకుళమాత ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాతకాల్వ పేరూరు బండపై వెలసిన వకుళమాత ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, ఈ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని టిటిడి ఛైర్మన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. పేరూరు వకుళామాత ఆలయాన్ని టీటీడీ ఛైర్మన్ శుక్ర వారం సాయంత్రం సందర్శించారు. ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, క్యూ లైన్లు పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులపై నివేదిక తయారు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. తక్షణం చేపట్టాల్సిన పనుల వివరాలను తమ దృష్టికి తీసుకువస్తే టిటిడి బోర్డులో చర్చించి ఆమోదం తెల్పుతామన్నారు. అంతకుముందు ఆలయ అధికారులు, అర్చకులు ఛైర్మన్‌కు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేపట్టి అమ్మవారి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన ఎస్పీ



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను శుక్ర వారం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ డేగల ప్రభాకర్, సీఐ నరసింహారాజు, ఎస్సై లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కరకంబాడి రోడ్‌లో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్‌లో కళాశాలకి చెందిన ఉమెన్ ఎంపవరుమెంట్ సెల్ తిరుపతి కి చెందిన ఫెమి9 వారి ఆధ్వర్యంలో హార్మోన్ల మార్పు ఆరోగ్య కరమైన జీవనశైలి అనే అంశం మీద శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా ఫెమి9కి చెందిన అర్. అనంత్ హజారె సభను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థినులు చదువు తో పాటు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి అని,శుచికరమైన ఆహారం రోజు వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్స్ సమతుల్యంగా ఉంటాయి అని తెలియచేసారు. ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతో పాటు, వ్యాయామం, యోగలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మన్నెం.రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం.రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవింద కుమార్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జి.చంద్రకళ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## కొత్త ఇండ్లు నెల్లిపులి గంగమ్మ ఆలయంలో చోరీ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలంలోని శెట్టిపేట పంచాయతీ కొత్తఇండ్లు నెల్లిపుల్లి గంగమ్మలయంలో చోరీ జరిగింది. గ్రామానికి సమీపంలో పొలాల మధ్య ఆలయం ఉంది. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయానికి ఉన్న గేటు తాళాలు పగలగొట్టి లోపల ఉన్న హుండీ తెరచి అందులోని నగదును అపహరించుకుని వెళ్లారు. అంతేకాకుండా అమ్మవారి మెడలోని రూ. 20వేలు విలువచేసే బంగారం నల్లపూసల దండను దొంగలించుకుని వెళ్లారు. గతంలోనూ మూడుమార్లు ఆలయంలో దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆలయం వద్ద వీధిలైట్లు అమర్చాలని వారు కోరుతున్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి లో కూటమి తెలుగుదేశం



ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షుడు హరిరాయల ఆధ్వ ర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పింఛన్లు వంటివి అర్హులైన వారికి అందిస్తామని హరి రాయల్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాసాగర్ , కార్తీక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళిక శిక్షణాకి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పర్సన్స్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయిలో జరిగిన గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళిక శిక్షణా కార్యక్రమానికి జిల్లా నుండి డి.పి.యం సిబ్బంది రిసోర్స్ పర్సన్స్ గా వెళ్లి శిక్షణ తీసుకోవడం జరిగినది. వీరు 17,18 తేదీలలో మండల స్థాయి సిబ్బంది అయిన ఏ.పి.యం సి.సిలకు శిక్షణాకార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.యన్. శోభన్‌బాబు హాజరు అయ్యి ఏ.పి.యం., సి.సిలకుఅవగాహన కలిపిస్తూ, సంఘాలు గ్రామసంఘం స్థాయిలలో అవగాహన కల్పించి 4 రకాలైన ప్రణాళికను (1. అర్హత ప్రణాళిక, 2. జీవనోపాధుల ప్రణాళిక, 3. పబ్లిక్ ఆస్తులు, సేవల వనరుల అభివృద్ధి ప్రణాళిక 4.సామాజిక అభివృద్ధి ప్రణాళికలను మహిళలను సామూహిక భాగస్వాములను చేయాలని తెలియజేసారు. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామ స్థాయి ప్రణాళికలను తయారు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలన్నారు.

## ఒకరిపై ఒకరు అన్నదమ్ములు దాడి

**పుంగునూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాగాండ్లపల్లి పంచాయతీ పెద్ద బర్నేపల్లికి



చెందిన చెంగప్ప కుమారులు శంకర, చంద్రశేఖర్‌లు ట్రాక్టర్‌ను ఫైనాన్స్‌కి తీసుకుని ఒకరికొకరు షూరిటీ పెట్టుకున్నారు. ఈ క్రమంలో శంకర తను పూర్తిగా ఫైనాన్స్‌ని కట్టేసి ఆర్‌సి ఇమ్మని అడుగగా ఫైనాన్స్ వారు మీ తమ్ముడికి షూరిటీ ఇచ్చావు నీవు నీ తమ్ముడి ట్రాక్టర్ ఫైనాన్స్ అమౌంట్ కడితే నీకు ఆర్సి ఇస్తామ న్నారు. ఈ విషయమై గత రెండు సంవత్సరాలు నుండి ఇరువురి మధ్య గొడవ జరుగుతున్నది. శుక్రవారం ఉదయం శంకర్ చంద్రశేఖర్‌తో గొడవ పడ్డారు. ఈ గొడవలో శంకర్ తలకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసుల కేస్ దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జూట్ బ్యాగుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని గంగమ్మ గుడి వీధి



నందు జే ఆర్‌వై షాపింగ్ కాంప్లెక్స్ నందు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల నివారణ చర్యల్లో భాగంగా మెప్మా వారి సహకారంతో జూట్ బ్యాగుల విక్రయ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. విక్రయ కేంద్రాలలో వివిధ సైజులతో అతి తక్కువ ధరతో జూట్ బ్యాగులను విక్రయించుట జరుగును. కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లో బదులు జూట్ బ్యాగులను విరివిరిగా ఉపయోగించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏరియా హాస్పిటల్ ను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఏరియా హాస్పిటల్ నందు అందుతున్న వైద్య సేవలు పారిశుద్ధ్య నిర్వహణ ఓపీ సేవలు, రిజిస్టర్లు అయినటువంటి గైనకాలజీ, ఆస్తమాలజీ, ఈఎన్‌టి, ఆర్థోపెటిక్, ఆపరేషన్ థియేటర్ తనిఖీలు చేసి తగు సూచనలు అందించారు. రోగులతో సంభాషించి వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, మెప్మా సిఎంఎం బాబా, హాస్పిటల్ సూపర్ రెండెంట్ మమతా రాణి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, సుబ్రహ్మణ్యం గౌడు, బిఆర్సి కుమార్, గిరిబాబు, కుట్టి, ఆర్పీలు, మహిళా మండలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభు త్వం ముఖ్య ఉద్దేశమని పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ అన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమంలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం పరిధి లోని శుక్రవారం ఐరాల మండలంలో ఎమ్మెల్యే కె.మురళీ మోహన్ పర్యటించి ఆయన చేతులు మీదగాపలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రరోంబొత్సవాలు చేశారు. ప్రజలు అడుగడుగునా ఘనంగా నీరాజ నాలు పలుకారు. ఐరాల మండలం పరిధిలోని చింతగుబ్బలపల్లె, మద్దిపట్లపల్లె గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ కలికిరిమురళీమోహన్. పాల్గొన్నారు.ఇది ఇలాఉండగా చింతగుబ్బలపల్లె గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గారికి ఐరాల మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజమాలలు, దుశ్శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చింతగుబ్బలపల్లె గ్రామంలో 3లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించి, ఇంటింటికి వెళ్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను





పంచుతూ.. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామా ల్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతా బాబునాయుడు, ఐరాల సింగల్ విండో ఛైర్మన్ శేషాద్రి నాయుడు, కాణిపాకం మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మేదర్లమిట్ట మోహన్‌నాయుడు, దేవాజీ, చంద్ర శేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గోన్నారు.

## వీరబల్లి అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు

### 3 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా సానిపాయ సమీపంలోని వీరబల్లి అటవీ ప్రాంతంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు మూడు ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ పీ.నరేష్ టీమ్ స్థానిక ఎఫ్ బీఓ అనిల్ కుమార్‌తో కలసి వీరబల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేస్తుండగా అయ్యలవారి పల్లి వద్ద ఒక వ్యక్తి మోటారు సైకిల్‌తో నిలబడి ఉన్నాడు. అతన్ని సమీపించడంతో అతను మోటారు సైకిల్ వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు అతన్ని పట్టుకుని, అతని వద్ద నుంచి మూడు ఎర్రచందనం



దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు తప్పని తిప్పలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టు మార్గాన తిరుమలకు నడిచి వెళ్లే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ నిబంధనలు, టోకెన్ల పంపిణీలో మార్పులు, భక్తులకు అవగాహన లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. శ్రీవారి మెట్టు మార్గంలో మొదటి చెకింగ్ పాయింట్ వద్ద ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉంది. వాటర్ బాటిళ్లకు అనుమతి లేదు.భక్తులు తమ కుటుంబ సభ్యులతో సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడంపై సెక్యూ రిటీ సిబ్బంది నిషేధం విధిస్తున్నారు. చిన్నపిల్లలతో వెళ్లే కుటుంబా లకు ఈ నిబంధనలపై ముందస్తు సమాచారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో శ్రీవారి మెట్టు వద్ద నడచి వెళ్ళు భక్తులకు టోకెన్లు ఇచ్చేవారు. అయితే, ఆటో డ్రైవర్ల అధిక వసూళ్ల కారణంగా రెండు నెలల క్రితం టోకెన్ల పంపిణీని అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్‌కు మార్చారు.ఈ మార్పుపై సరైన అవగాహన లేకపోవడంతో, శ్రీవారి మెట్టుకు చేరుకున్న భక్తులు దర్శనం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.అలిపిరి భూదేవి కాంప్లెక్స్ నుండి శ్రీవారి మెట్టుకు ఆటోల రాకపోకలు భారీగా ఉన్నప్పటికీ, టోకెన్ల మార్పు భక్తులకు కొత్త సమస్యను సృష్టించింది.సమస్య చిన్నదైనప్పటికీ, సరైన పరిష్కారం చూపకపోవడం వల్ల ఇది పెద్ద సమస్యగా మారి భక్తులను తప్పకతీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. టీటీడీ అధికారులు ఈ సమస్యలపై దృష్టి సారించి, భక్తులకు సరైన సమాచారం అందించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుకుంటు న్నారు. శ్రీవారి మెట్టు మార్గంలో చిన్న పిల్లలతో వెళ్లే భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చిన్న పిల్లలతో కాలి నడకన వెళ్లే భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులుపడుతున్నారు. బయటి నీళు పిల్లలకు ఇవ్వలేమని, వారికి సురక్షితమైన తాగునీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భక్తులు దేవుడి ఫోటోలు తీయకపోయినా, వ్యక్తిగత సెల్ఫీలు లేదా ఫోటోలు తీసుకోవడంపై సెక్యూరిటీ సిబ్బంది అభ్యంతరం చెబుతున్నారని భక్తులు వాపోతున్నారు. తిరుపతి నుంచి ఆటోల రద్దీ పెరిగిందని, టోకెన్ల పంపిణీ కేంద్రం మారిన నేపథ్యంలో ఆటోల కోసం అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని శ్రీవారి భక్తులు ఆవేదన చెందుతున్నారు.

# తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి

## - టీటీడీ ఈఓ శ్యామలరావు అధికారులకు ఆదేశం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ఉపయోగంలోకి తీసుకురావాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో నిరుపయోగంగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ భవనాన్ని శుక్రవారం ఉదయం అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిస్థితిపై ఆరా తీస్తూ మరమ్మతులు చేయడం లేదా ఆ ప్రాంతంలో కొత్త భవనాన్ని నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. అంతకుముందు హెచ్ వీడీసీ, బాలాజీ నిలయం, తిరుమల మందిరం(ఆంప్రో రెస్ట్ హౌస్) విశ్రాంతి భవనాలను పరిశీలించి పరిస్థితిని బట్టి మరమ్మతులు, పునర్నిర్మాణంపై కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డిప్యూటీ ఈవో భాస్కర్, పంచాయతీ రెవెన్యూ డిప్యూటీ ఈవో వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**టీటీడీ ఈఓ పేరుతో ఫేక్ అకౌంట్**

**భక్తులు అప్రమత్తంగా ఉండాలి అని టీటీడీ తెలిపింది**

టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ అయిన ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి,



భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చింది. ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగింది. భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని, ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630, లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని టీటీడీ కోరడమైనది. భక్తులు కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేయడమైనది.

# సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

## : ఎమ్మెల్యే పాశిం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని ఆరూరు,అరవపాలెంలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేపట్టారు.ప్రజా సంక్షేమం,అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందన్న ఎమ్మెల్యే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,సీనియర్ నాయకులు శివ కోటారెడ్డి,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మారంరెడ్డి చిరంజీవి రెడ్డి,ఆరూరు గిరిబాబు నాయుడు,కంటేపల్లి దేవుడు,మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, కామిరెడ్డి సునీల్ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణయ్య, కాపులూరు చెంచురామయ్య ఆచారి,అధికారులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుదీపట్లలో గల శ్రీ స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే పలు రకాల పుష్పాలతో జలాలతో అమ్మవారిని అభిషేకించారు. అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. ఆలయంతో పాటు అభయ ఆంజనేయస్వామి, నాగభైరవ స్వాములను సైతం విశేష పూజలు నిర్వహించి అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలించిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. దేవాలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



# నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

## – 1.2 కిలోలు గంజాయి, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో, పూతలపట్టు మండలం, బండపల్లి గ్రామానికి చెందిన గంజాయి స్మగ్లర్ మోహన్ బాబు మరియు అతని కుటుంబ సభ్యుల వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేయడానికి తమిళనాడు రాష్ట్రం, వెల్లూరు జిల్లాకు చెందిన రమేష్, హరి, కృష్ణమూర్తి మరియు అంబూర్ కు చెందిన ఆకాష్, హరిహరన్ అనే వ్యక్తులు గంజాయి కొనుగోలు చేయడానికి వచ్చారు. గంజాయి స్మగ్లర్లు బండపల్లి గ్రామానికి సమీపంలోని హట్సన్ డైరీ వద్ద ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద ఉండగా, పోలీసులు బ్రిడ్జ్ వద్దకు చేరుకుని నలుగురిని స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 1.2 కిలోలు గంజాయి, మూడు ద్విచక్రవాహనాలు, సుమారు 3,90,000/- రూపాయల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి కేసులో అరెస్టయిన నలుగురు తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముద్దాయిలు రమేష్, హరి కృష్ణమూర్తి, ఆకాష్ మరియు హరిహరన్‌లను రిమాండ్‌కు తరలించారు. బండపల్లి గ్రామానికి చెందిన ముద్దాయి పరారిలో ఉన్నాడు ముద్దాయిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సి ఐ కృష్ణ మోహన్ తెలిపారు.

# 3వ నీలం సంజీవ రెడ్డి స్మారక ఉపన్యాసం

## – రాష్ట్ర అవార్డుల కార్యక్రమం

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) స్థాపించిన 3వ నీలం సంజీవ రెడ్డి స్మారక ఉపన్యాసం, నీలం సంజీవ రెడ్డి రాష్ట్ర పురస్కారాల బహుమతి కార్యక్రమాన్ని జూలై 25న సాయంత్రం 4.00 గంటలకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంతో కలిసి సంయుక్తంగా సెనేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ డి. సుందర్‌రామ్, ప్రొఫెసర్ బివి.మురళీధర్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ వై. వెంకటరామిరెడ్డి 3వ నీలం సంజీవ రెడ్డి స్మారక ఉపన్యాసం ఇస్తారని, 2025 సంవత్సరానికి నీలం సంజీవ రెడ్డి విశిష్ట రత్న రాష్ట్ర పురస్కారాన్ని స్వీకరిస్తారని పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మాజీ చైర్మన్, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ జి.యతిరాజులు అధ్యక్షత వహిస్తారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేసి, 5 విభాగాల్లో న్యాయ నిర్ణీత మండలి ఎంపిక చేసిన ప్రముఖులకు నీలం సంజీవ రెడ్డి రాష్ట్ర పురస్కారాలను ప్రదానం చేస్తారని పత్రికా ప్రకటనలో తెలిపింది. రాజోల్ ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీ రాజ్ మాజీ కమిషనర్ శ్రీ దేవ వరప్రసాద్, ఐఏఎస్ (రిటైర్డ్) ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొని, నీలం సంజీవ రెడ్డి పంచాయతీ రాజ్ శిరోమణి రాష్ట్ర పురస్కారాన్ని స్వీకరిస్తారని నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా నీలం సంజీవ రెడ్డి రాష్ట్ర పురస్కార గ్రహీతల గౌరవార్థం అగ్రశ్రీ ప్రత్యేక సావనీర్‌ను విడుదల చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రెస్‌క్లబ్ మరమ్మతులకు సహాయసహకారాలు అందిస్తా

## –తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ప్రెస్ క్లబ్ భవన రేనోవేషన్ చేపట్టింది.ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రెస్ క్లబ్ విచ్చేసి పనులను పరిశీలించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మురళి,సెక్రెటరీ బాలచంద్రలు ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న పనులను వివరించారు. ప్రెస్‌క్లబ్‌లో డయాస్ (స్టేజి) నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తుడా చైర్మన్ హామీ ఇచ్చారు. మీడియా మిత్రు లకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ చెంగాళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కాలంగి నది ఒడ్డున కొలువు తీరి ఉన్న ఆంధ్రా, తమిళ నాడు రాష్ట్రా భక్తుల కొంగు బంగారం సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ పరమేశ్వరీ శాకాంబరీ దేవి అలంకారంలో భక్తుభక్తులకు దర్శన మిస్తు్న శ్రీ చెంగా ళమ్మ పరమేశ్వరి అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో సాదరంగా ఆహ్వానించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి తల్లి దీవెనలు ఎల్లవే ళలా ఉండాలని దీవించారు. ఆలయ సిబ్బంది అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారం సందర్భంగా గుడి ప్రాంగణాన్ని వివిధ రకాల కూర గాయలు, పండ్లు, ఆకుకూరలతో ఆలయాన్ని బహు సుందరంగా తీర్చి దిద్దారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మంత్రముగ్ధులవుతున్నారు. అంతర రం ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక పూజలు జరిపించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం జిల్లా అధికార ప్రతినిధి తిరు మూరు సుదాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, డి. రవి.చి.పేరుమాళ్ళు, సాయి,సురేష్ నాయుడు, వెంకట స్వామి,వంశీ, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ చెంగాళమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే కురగొండ్ల దంపతులు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరమ్మ వారిని భక్తుల కారిక మేరకు 3 రకాల కూరగాయలు,2 రకాల పండ్లు తో శ్రీ. చెం గాళ్ళమ్మ ను శాకాంబరీ దేవి అలంకారంలో ఉన్న చెం గాళ్లమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించు కునేందుకు తిరుపతి జిల్లా వెంకటగిరి నియేజిక వర్గం ఎమ్మెల్యే కుర గొండ్ల రామక్రిష్ణా దంపతులు శుక్రవారం ఆలయానికి వచ్చేశారు. వీరికి ఆలయ ఇ.ఓ. ప్రసన్నలక్ష్మి ఆ లయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే చెంగాళమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ సిబ్బంది అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారం సందర్భంగా గుడి ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో ఆలయాన్ని బహు సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మంత్రముగ్ధులవుతున్నారు.వీరితో పాటు. సురేష్ నాయుడు, బందువులు. తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు

## - అసెంబ్లీ పిటిషన్ల కమిటీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, సైబర్ నేరాల కట్టడికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని, అసెంబ్లీ పిటిషన్ల కమిటీ ద్వారా సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటామని ఉపసభాపతి, కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణ రాజు తెలిపారు. శుక్రవారం అమరావతిలో అసెంబ్లీ కమిటీ హాలులో పిటిషన్ల కమిటీ సమావేశం నిర్వహించి ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నియంత్రణ, సైబర్ నేరాలపై చర్చించారు. సమావేశంలో కమిటీ సభ్యులు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేయగానే సైబర్ నేరం రిజిస్టర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బెట్టింగ్ యాప్ లపైనా ఈ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చు అని చెప్పారు. ఇదే సమయంలో బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.



## చంద్రగిరి ఎమ్మెల్యే తల్లి లక్ష్మీ భారతికి ఎమ్మెల్యే బొజ్జల శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీ భారతి స్వర్గస్తులైయరు. శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## పూడిన కాలువలను పట్టించుకోని అధికారులు



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** వీధి కాలువలు ఊడిపోయి వ్యాధికారుకాలు వెదజల్లుతున్నప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకురపల్లిలో ఈ పరిస్థితి నెలకొని ఉంది. వీధి కాలువలు ఉన్నప్పటికీ మురికి నీరు రోడ్లపై నిలువ ఉంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. రానున్నది వర్షాకాలం కాబట్టి మురుగునీరు అంతా ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు ఈ విషయం తెలిసినప్పటికీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తోటకురపల్లిలో వీధి కాలువలను పూడిక తీయించి ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షించాలని వారు కోరుతున్నారు.

## ఓపెన్ కాని ఓఏఎమ్ఐడీసీ వెబ్ సైట్!

- డిగ్రీ దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్లైన్ అంటూ తికమక
- దరఖాస్తులు ఎలా చేయాలో అర్థం కాక విద్యార్థులు సతమతం
- తమకు ఇప్పటికీ అర్థం కాలేదంటున్న కళాశాల అధికారులు, అధ్యాపకులు
- డిగ్రీని భ్రష్టుపట్టించి విద్యార్థులతో ఆడుకుంటున్న ఉన్నత విద్యామండలి
- అడ్మిషన్లు చేపట్టడం చేతకాకే అయోమయం సృష్టిస్తున్నారంటున్న విద్యార్థులు

డిగ్రీ విద్యను భ్రష్టు పట్టించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడి నాలుగు నెలలు కావస్తున్న అడ్మిషన్ల చేపట్టడంలో ఉన్నత విద్యామండలి విఫలమైంది. విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావంతుల నుంచి చీవాట్లు తింటున్న విద్యామండలి ఎట్టకేలకు ధరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్లైన్ అంటూ హంగామా చేసి రెండు రోజుల క్రితం ప్రకటన విడుదల చేసింది. కానీ ఇప్పటి వరకు ఆన్లైన్ అడ్మిషన్స్ మోడ్యుల్ ఫర్ డిగ్రీ కాలెజెస్ (ఓఏఎల్డీసీ) వెబ్సైట్ కనీసం ఒపెన్ కాకవడం లేదు. డిగ్రీ అడ్మిషన్ల విధానంపై స్పష్టత లేకుండా ప్రకటన విడుదల చేసిన ఉన్నత విద్యామండలి వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**విధి విధానాలపై స్పష్టత ఏది...!**

జిల్లాలో సుమారు 30వేల మంది విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలకోసం గత నాలుగు నెలలుగా ఎదురు చూస్తున్నా ప్రభుత్వంలో చలనం రాలేదు. ద్యుయల్ మేజర్ అంటూ అనవసర రాద్ధాంతం చేసి కమిటీ నివేధిక రావాలంటూ మూడు నెలలు కాలయాపన చేసిన ఉన్నత విద్యామండలి చివరకు చేతులెత్తేసింది. గత ప్రభుత్వం అవలంబించిన సింగిల్ మేజర్ సబ్జెక్ట్ తోనే అడ్మిషన్లు చేపట్టడమే ఉత్తమమని భావించి ఏట్టకేలకు ప్రకటన చేసింది. ఆన్లైన్, ఆఫ్లైన్ లోనూ విద్యార్థి ఆధార్ కార్డుతో ధరఖాస్తు చేసుకోవాలంటూ ప్రగల్భాలు పలికింది. ఓఏఎమ్జీసీ వెబ్ సైట్ లో అన్ని వివరాలు పొందిపరిచామంటూ ప్రకటన చేసిన ఉన్నత విద్యామండలి అడ్మిషన్ల నిబంధనలపై స్పష్ట ఇవ్వలేదు. దీంతో ఏమి చేయాలో పాలుపోలేని స్థితిలో విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాలల చుట్టూ తిరుగుతున్నారు.

**వెబ్ సైట్ ఓపెన్ కాక అయోమయంలో విద్యార్థులు...**

ఉన్నత విద్యామండలి అడ్మిషన్లకు అనుమతులు జారీ చేసినట్లు ప్రకటించినా ఓఏఎమ్ఏసీ వెబ్ సైట్ శుక్రవారం వరకు తెరుచుకోకపోవడం గమనార్హం. దీంతో డిగ్రీ కళాశాలల అధికారులు, అధ్యాపకులు అయోమయంలో పడ్డారు. ప్రవేశాలపై ఉన్నత విద్యామండలి ఎటువంటి విధివిధానాలు తమకు తెలపలేదని, వెబ్సైట్ ఒపెన్ అయితేగాని ప్రవేశాలపై స్పష్ట రాదని తేల్చిచెబుతున్నారు. ఆఫ్లైన్ ద్వారా సైతం ధరఖాస్తు చేసుకోవచ్చనే ప్రకటన తర్వాత విద్యార్థులు కళాశాల చుట్టూ తిరుగుతన్నారని అధ్యాపకులు వాపోతున్నారు. తమకే స్పష్టత లేనప్పుడు విద్యార్థులకు ఏమని సలహా ఇస్తామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లు అంతా కన్ఫ్యూజన్గా ఉన్నాయని అధ్యాపకులు తలపట్టుకుంటున్నారు. ఈ ఏడాది జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కళాశాలలో భారీ స్థాయిలో అడ్మిషన్లు పడిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కళాశాలలోని కొన్ని కోర్సులకు సింగిల్ డిజిట్ అడ్మిషన్లు జరిగితే కోర్సుల మనుగడతో పాటు, అధ్యాపకుల భవితవ్యం ఆగమ్యగోచరంగా మారనుంది. ప్రైవేటు కళాశాల యాజమాన్యాల పరిస్థితి మరింత దారుణంగా మారనుంది. గత ఏడాది సైతం కొన్ని డిగ్రీ కళాశాలలో







20శాతంకు మించి ప్రవేశాలు జరగకపోవడం, ఫీజు రీయింబర్స్ అందకపోవడంతో మూతపడేదిశగా పయనిస్తున్నట్లు సమాచారం.

**జిల్లాలో డిగ్రీ కళాశాల సమాచారం**

ప్రభుత్వ కళాశాలలు....17, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు....104

టీటీడీ డిగ్రీ కళాశాలలు....5

**యువగళం మూగబోయిందా..?**

యువతకు నేను ఉన్నానంటూ యుగళం పాదయాత్రలో ప్రగల్భాలు పలికిన లోకేశ్ మంత్రి పదివిలో కూర్చొని నోరు మెదపడం లేదు. యుగళం మూగబోయినట్లుంది. డిగ్రీ అడ్మిషన్లను అస్థవ్యవస్థం చేసిన ఉన్నత విద్యామండలి అధికారులపై చర్యలు తీసుకోవాలి. డబుల్, సింగిల్ అంటూ మూడు నెలలు గడిపారు. ఇప్పుడు ఆన్లైన్, ఆఫ్లైన్ అంటూ కన్ఫ్యూజ్ చేస్తున్నారు. గత ఏడాది ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను నరయాతనకు గురి చేశారు. ప్రభుత్వానికి విద్యారంగ అభివృద్ధిపై చిత్తశుద్ధిలేకపోవడం దారుణం.

**వైయస్సార్సీపి విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్**

**డిగ్రీ విద్యను భ్రష్టు పట్టించారు......**

రాష్ట్ర చరిత్రలో డిగ్రీ ప్రవేశాలు జాప్యం కావడం ఇదే తొలిసారి. ప్రభుత్వం విద్యార్థులను వేధిస్తోంది. వారి జీవితాలతో చెలగాటమాడుతోంది. ఉన్నత విద్యామండలి అధికారులు రెండు రోజుల క్రితం ఇచ్చిన ప్రకటన అయోమయంగా ఉంది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు డిగ్రీ ప్రవేశాలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం డిగ్రీ విద్యను భ్రష్టు పట్టించింది. ఆఫ్లైన్, ఆన్లైన్ అంటూ విద్యార్థులను కన్ఫ్యూజన్ లోకి నెట్టింది.

**వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి**

**విద్యార్థుల జీవితాలలో చెలగాటం....**

కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థనం సర్వనాశం చేసింది. ఇంటర్ ఫలితాలు వెలువడి నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ప్రవేశాలు చేపట్టకుండా కాలయాపన చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం దారుణం. ఉన్నత విద్యామండలి నిర్ణయాలతో ఈ ఏడాది డిగ్రీ కళాశాలలో కనీసం 40శాతం కూడా ప్రవేశాలు పెరిగే పరిస్థితి లేదు. విద్యారంగం సర్వనాశనం చేశారు.

**ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి,**
**సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్**

**- తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

## మూల్యాంకనం రెమ్యునరేషన్ సొమ్ము చెల్లించండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** 10 వ తరగతి మూల్యాంకనం రెమ్యునరేషన్ సొమ్ము చెల్లించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఘంటా మోహన్, చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ శుక్రవారం చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు ఏ డి వెంకటేశ్వరరావు ని కలిసి వినతి పత్రం సమర్పించారు.



అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పూర్తయి మూడు మాసాలైనా ఇంతవరకు పేపర్లు దిద్దిన ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన రెమ్యునరేషన్ చెల్లించలేదని వెంటనే చెల్లించడానికి చర్యలు చేపట్టాలని తెలియజేయడమైనదని, అలాగే చిత్తూరు జిల్లాలో బదిలీలకు ముందు ఇచ్చిన ప్రమోషన్లలో సోషల్ స్టడీస్, గణితం, బయాలజీ సబ్జెక్టులకు సంబంధించి పదోన్నతుల పోస్టులు మిగిలిపోయాయని , వెంటనే మిగిలిన పోస్టులను పదోన్నతి ద్వారా భర్తీ చేసినట్లయితే సబ్జెక్టు నిపుణుల కొరత ఉన్న పాఠశాలలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను కూడా పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమల్లో భాగంగా వివిధ ప్రాథమిక పాఠశాలలకు నేరుగా సరఫరా చేయకుండా క్లస్టర్ కేంద్రాల్లో సన్న బియ్యం, రాగి పిండి ఇస్తున్నారని దీనివలన ప్రాథమిక పాఠశాలల కేంద్రాలకు తీసుకు వెళ్లడానికి ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని కావున నేరుగా క్లస్టర్ పాఠశాలల్లో కాకుండా సరఫరా చేయవలసిన పాఠశాలలకు నేరుగా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు లింగమూర్తి యాదవ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ చెల్లింపులు వేగవంతం చేస్తాం : జడ్పీ సీఈఓ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భవిష్య నిధి రుణాలు, తుది మొత్తాల చెల్లింపులు వేగవంతమయ్యేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఎస్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ ,చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్ మోహన్ రెడ్డి, బోడే మోహన్ యాదవ్, చిత్తూరులో జడ్పీ సి. ఇ. ఓ రవికుమార్ నాయుడును కలసి, వినతిపత్రం సమర్పించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మాట్లాడుతూ పదవీ విరమణ చెందిన వారికి తుది మొత్తాలు చెల్లించడంలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిపిఎఫ్ తరహాలో జెడ్ పి పి ఎఫ్ ఖాతాదారులకు కూడా ప్రతి నెల, పిఎఫ్ చందాల జమలకు సంబంధించి ఎస్ ఎం ఎస్ సౌలభ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మిస్సింగ్ క్రెడిట్స్ నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని, కారుణ్య నియామకాలు వేగవంతం చేయాలని కోరారు. జడ్పీ సీఈవో మాట్లాడుతూ, రాష్ట్రంలో మిగిలిన జిల్లాల కంటే చిత్తూరు జిల్లాలో భవిష్య నిధి ఖాతాల నిర్వహణ



మెరుగ్గా నిర్వహించడానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. పిఎఫ్ రుణాలు, తుది మొత్తాల చెల్లింపులు జాప్యం నివారించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు లింగమూర్తి,చంద్రన్, నరేంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## గ్లాపింగ్ రెజ్లింగ్ పోటీలలో ప్రతిభతో పథకాలు కైవసం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గిరిజన భవన్ వేదికగా ఈనెల 12 నుంచి రెండు రోజు పాటు జరిగిన ఏపీ 5వ రాష్ట్ర గ్రాప్లింగ్, రెజ్లింగ్ ఛాంపియన్ షిప్-2025లో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన కుస్తీ పోటీలలో సుమారు 17మంది విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం కళాశాలకు గర్వకారణమన్నారు.

**పతకాలను సాధించిన విద్యార్థినిలు :** ఎస్ అమృత బంగారు వెండి పతకం, ఈ సౌమ్య రెండు బంగారు పథకాలు, కే రెడ్డి జీవన, ఎస్ చంద్రకళ, ఎమ్.భావన, ఎస్.ప్రవి, కె.శశిరేఖ, ఎస్.పూజ, ఆర్.దీపిక బంగారు పతకాలు, అలాగే ఎమ్.ధాత్రి మొగధారమ్మ, డి.నేహశ్రీ, ఎన్.పూజ, వై.స్వాతి లక్ష్మి, డి చైతన్యశ్రీ,ఆర్ లక్ష్మి లావణ్య రజత పథకాలు, ఎ.దీపిక, ఎన్.పూజశ్రీ కాంస్య పథకాలు సాధించారు.

## నాద్విక్ రెడ్డి జన్మదినంలో బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 32 వవార్డు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గంగాధరం రెడ్డి మనవడు నాద్విక్ రెడ్డి మొదటి జన్మదినం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బర్త్‌డే వేడుకలో బొజ్జల రిషిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘ నాయకులు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు వినతిపత్రం అందించారు. ఇటీవల కాలంలో తమ సమీప బంధువు గంగమ్మ ఆలయం కు వచ్చేందుకు కొండను ఎక్కుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడ్డాడని ఆ సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని వారు అన్నారు. అధిక ఖర్చుతో కూడిన వాహనంను తీసుకుని వెళ్లి అతని ప్రాణాలను రక్షించుకున్నామని ఈ సందర్భంగా వారన్నారు. బోయకొండకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని భక్తుల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఆలయానికి తమ వంతు సాయం చేస్తామని వారు ఉప కమిషనర్ ఏకాంబరంకు వినతి పత్రం అందిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు జన్నే రాజేంద్రనాయుడు , యువజన అధ్యక్షుడు ఆవుల విశ్వనాథ, నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## శమీపతి యాదవ్‌కు ఏఎంసీ ఛైర్మన్ పదవి

**- టిడిపి నాయకులు ఆనందోత్సవాలు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు శుక్రవారం టిడిపి నాయకులు కార్యకర్తలు నల్లబాల శమీపతి యాదవ్ కు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్ర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి బాణసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మంగళం సోమశేఖర్ ఎంసీ పల్లి బాలాజీ మధు రాగనపల్లి నరసింహులు అంజి బుడ్డన్న బయన్నవెంకటరెడ్డి నాగరాజా లక్ష్మీపతి యాదవ్ చెర్లోపల్లి గంగులప్ప గూడూరు పల్లి బాల వేణు అమర రమణ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి4 విధానంపై కారూరులో గ్రామ సభ



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కారూరు గ్రామపంచాయతీ నందు పి4 విధానం పై శుక్రవారం ఎంపీడీవో శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలో గతంలో సర్వే చేసినప్పుడు గుర్తించిన కుటుంబాలనుండి పేదరిక కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని ఈ పేదరిక కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పిలవడం జరుగుతుందని, ఈ గ్రామ సభలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులు సహాయం చేసి వారిని పేదరికం నుండి విముక్తిని కలిగేటట్లు సహాయం అందించగలగాలని సహాయం అందించే వారిని మార్గదర్శకులు అంటారని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, బంగారు కుటుంబాలు పాల్గొన్నారు.

## కూటమి పరిపాలనలో ఏర్పేడు మండలం అభివృద్ధి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం కోబాక గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి ,పున్నారావు, శివశంకర్ రెడ్డి , సూరి నాయుడు, బాబునాయుడు, రవి నాయుడు, ఎక్స్ ఎంపీపీ మురగయ్య, సుబ్రహ్మణ్యం(యూనిట్) గుణయాదవ్ ,రాచేతి సుబ్రహ్మణ్యం, చంద్ర రెడ్డి, మునెయ్య(యూనిట్ ) మధు, రామచంద్ర, గంగులనాయుడు, వై వెంకటమునీ, టి ఈశ్వరయ్య, నాగరాజు, ప్రుధ్వి, రాఘవేంద్ర, బాలాజీ , బాబు నాయుడు, జయప్రకాష్ నారాయణ, గౌరి( ఎంపీటీసీ), బాలకృష్ణ, కృష్ణవేణి, హంస, రవి, రాజగోపాల్, రామదాసు, మునేశ్వర్, సుబ్బు యాదవ్, అంకయ్య,ప్రసాద్ నాయుడు, సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు, పాల్గొన్నారు.

# అంతరాయం లేని విద్యుత్ సరఫరానే లక్ష్యం

**-సమీక్ష సమావేశంలో సిఎండి కె.సంతోష రావు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు,సిబ్బంది విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సంస్థ అధికారులతో సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లోనే నివాసం వుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. సంస్థ పరిధిలో ఈ యేడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఫీడర్ ట్రిప్పింగ్స్ గరిష్ఠంగా అనంతపురం సర్కిల్లోనూ,అలాగే కనిష్ఠంగా కర్నూలు సర్కిల్లోనూ నమోదైనట్లు తెలిపారు.ఫీడర్ ట్రిప్పింగ్స్ పై సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ,వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు.పిఎం సూర్యఘర్ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను వినియోగదారులకు సమగ్రంగా వివరించి సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతుల పొలాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను గుర్తించినట్లయితే వాటిని వెంటనే మార్చాలని, లూజ్ లైన్లను సరిచేయాలని సూచించారు. పెండింగ్ వున్న వర్క్ ఆర్డర్స్ ను వెంటనే క్లోజ్ చేయాలని,వర్క్ ఆర్డర్స్ క్లోజ్ చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకో వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ టెక్నికల్,హెచ్ఆర్డి కె. గురవయ్య,డైరెక్టర్/ప్రాజెక్ట్స్ పి.అయూబ్ ఖాన్,చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి,డి.ఎస్.వరకుమార్, కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని,పి.హెచ్.జానకిరామ్, కె.ఆదిశేషయ్య,ఎన్. శోభావాలెంటినా, కె.రామమోహన్ రావు, పి.మురళి,జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సురేంద్ర రావు, మురళి,శ్రీకాంత్,చక్రపాణి,నరేంద్రనాథ్, రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు విజయన్,రమణ,ఉమాపతి,సంపత్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి,సుధాకర్, శేషాద్రి శేఖర్,ఇస్మాయిల్ తోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల్లో పరిమాణం బట్టే కూలీ : పిడి



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనుల్లో కూలీలకు కూలీ గిట్టుబాటు అయ్యే విధంగా వారికి అవగాహన కల్పించి పనులు చేయించాలని పిడి శ్రీనివాసప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిల్లకూరు మండలం తిమ్మనగారిపాళెం గ్రామంలో కమ్యూనిటీ పాండ్ వద్ద ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఎంత పరిమాణంలో తవ్వకం చేస్తే 307 రూపాయల కూలీ వస్తుందో ఉపాధి శ్రామికుల వివరిస్తూ సిబ్బందికి సూచించారు. కూలీలకు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఎపిఓ గిరిబాబు, క్షేత్ర పరిశీలకుడు, కూలీలు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అదుర్తిహించాలని రాయలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ మాదాసు మురగయ్య అన్నారు శుక్రవారం రాయల చెరువు ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన తణుకు మునిరాజు కుటుంబ సభ్యులు విద్యా సామగ్రిని ఉచితంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెరగాలంటే అది ఒక విద్యుతోనే సాధ్యమవుతుందని చెప్పారు. దాత మునిరాజులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులను గుర్తించుకొని చక్కగా చదువుకోవాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిక్రిష్ణారెడ్డి ఉపాధ్యాయులు మైథిలి, కృష్ణమ్మ, లోకేశ్వరి, జనార్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు



**పలమనేరు, మేజర్ న్యూస్:** రూరల్ మండలంలోని కరిడి మడుగు పంచాయతీ పరిధిలో ఉన్న నలగాంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి నాయకులు వెళ్ళినారు.ఈ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను ప్రజలకు అందించారు. ఒక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఇందులో జిల్లా రైతు విభాగ అధ్యక్షులు జగదీష్ నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, జనరల్ సెక్రటరీ గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు దేవా నాయుడు, బాలాజీ, హేమగిరి, గోవింద యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన సామాజిక సేవ కార్యకర్త



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసిన చిత్తూరు ఎస్పి మణికంఠ చందోలును మర్యా దపూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన సేవా కార్యకర్త మధుమోహన్ రావు ఇలాంటి సేవ కార్యక్రమాలు మరింత చేపట్టాలని ఎస్పీ మధుమోహన్ రావును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు లా అండ్ ఆర్డర్ ఎస్ఐ లోకేష్ రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్ర మహిళా సమావేశానికి హాజరైన మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళా పదాధికారుల సమావేశానికి చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు, తిరుపతి పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు దువ్వూరు భారతమ్మ శుక్రవారం హాజరైనట్లు తెలిపారు.శుక్రవారం మంగళగిరిలో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు,హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల సమావేశానికి అందిన పిలుపుమేరకు హాజరైనట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల విజయంలోనూ మహిళలు టీడీపీకి రథసారధులుగా నిలుస్తున్నారన్న ఆమె మహిళా సాధికారత,మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కష్టనష్టాలకు ఓర్చి పదవులు చేపట్టి,పార్టీ పటిష్టతకు పని చేస్తున్న గ్రామీణ ప్రాంత మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.ఉన్నత నామినేటెడ్ పదవుల్లో గ్రామీణ ప్రాంతాల్లో పదవులు చేపట్టి, పార్టీయే ప్రాణంగా అంకితభావంతో పని చేస్తున్న మహిళలకు సముచిత స్థానం కల్పించి,ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవించినట్లు కూడా తెలిపారు.

## ప్రేమికులకు అడ్డాగా బాబు జగజ్జీవన్ రామ్ పార్క్...



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని బాబు జగజ్జీవన్ రామ్ పార్క్ లోని తల్లిదండ్రులు తమ పిల్లలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడిపించుకునేందుకు తీసుకొస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే బాబు జగజ్జీవన్ రామ్ పార్క్ లవర్స్ కలకలం రేపింది. పిల్లలు ఆడుకునే పార్క్‌లో ఇలా లవర్స్ అసభ్యకరంగా చేష్టలకు పాల్పడుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్వాహకులపై మండిపడుతున్నారు. గతంలో అనేక పర్యాయాలు ఇలాంటి అరాచక కార్యక్రమాలపై సంబంధిత అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందిన స్పందించకపోవడంతో రోజురోజుకి ఇక్కడ అసాంఘిక కర్యక్రమాలు అధికమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలపై చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



## మిట్ట కండ్రిగలో సమస్యలు పరిష్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 28 వవార్డు మిట్ట కండ్రిగలో సుపరిపాలన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యటించడం జరిగినది. సుపరిపాలనలో తొలి అడుగు ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ కరపత్రాలు పంచడం జరిగింది. ఆ ప్రాంతంలో సిసి రోడ్లు, డ్రైన్లు ,బోరు, మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు అడగారు. వాటిలో కొన్ని టెండర్లకు పిలిచి ఉన్నవి మిగతా పనులు కూడా తొందరగా వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. వార్డులో ముగ్గురు వ్యక్తులు ఆరోగ్యం సరిలేకుండా మంచం మీద ఉన్నారు వారికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్, యూనిట్ ఇంచార్జ్ రమేష్ బాబు, వార్డు ఇంచార్జ్ భాస్కర్ గౌడ్, గంగిరెడ్డి, ఆనంద్ చిట్టి మునిరత్నం ,రవి, గోపి యాదవ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ మునిరత్నం రెడ్డి మృతి తీరని లోటు

**-మాజీ డిప్యూటీ సీఎం**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం కు చెందిన డాక్టర్ మునిరత్నం రెడ్డి మృతి తీరని లోటు అని మాజీ డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి అన్నారు. శుక్రవారం డాక్టర్ మునిరత్నం రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ మునిరత్నం రెడ్డి నిబద్ధతగల వ్యక్తి అని కొనియాడారు. మృతుని కుటుంబాన్ని ఆయన తన కుమార్తె కృపా లక్ష్మితో కలిసి పరామర్శించారు. తన తండ్రి డాక్టర్ మునిరత్నం రెడ్డి మృతి చెందిన బాధలో ఉన్న కుమార్తె జీడి నెల్లూరు వైసీపీ మహిళా అధ్యక్షురాలు, వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు ఎన్ రాధికను మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఓదార్చి ధైర్యం చేకూర్చారు. నారాయణస్వామి వెంట మండలంలోని వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మృతి చెందిన డాక్టర్ మునిరత్నం రెడ్డి మృతదేహానికి మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## చిన రెడ్డి మృతికి రాజేష్ నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం సంత బయలు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నేత బోడి రెడ్డి పెద్ద రెడ్డి తమ్ముడు చిన్నరెడ్డి (47) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఆ గ్రామానికి చేరుకున్నారు. చిన్న రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న రెడ్డి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చేకూర్చారు. కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి, ముని రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు

## భవిత కేంద్రం తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న భవిత కేంద్రాన్ని సహిత విద్య సమన్వయకర్త మధు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.. పిల్లలతో కొంత సేపు మాట్లాడి విద్యాపరమైన విషయాలను గురించి వారి యొక్క జ్ఞానతనమైన విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు పిల్లల అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల యొక్క శారీరిక మరియు మానసిక పరిస్థితులను సహిత విద్య ఉపాధ్యాయురాలతో అడిగి తెలుసుకున్నారు అలాగే ఏఎస్ఓ భాషా గారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, తర్వాత భవిత కేంద్రం యొక్క రికార్డ్స్ రిజిస్టర్స్ ను పరిశీలించి అక్కడ ఉపాధ్యాయులతో కొంతసేపు మాట్లాడి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయురాలు సింధుజ రేఖ, పిల్లలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహాయకులతో సమావేశం



**వాకాడు మేజర్‌న్యూస్:** మండలములోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయములో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎ దీప కొత్తగా విధులలో చేరిన గ్రామ వ్యవసాయ సహాయకులుకు దిర నిర్మానం చేయడానికి సమావేశం నిర్వంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిద్ధించి రైతుసేవా కేంద్రాలు ఎప్పుడూ అందుబాటులో రైతులకు ఎప్పుడు సంప్రలు, తారకలు ఇస్తూ బాధ్యత గావుండాలని సూచిచారు. అలాగా సహాయ గణాంక అధికారి కె. మధు పంట కోత ప్రయోగాలు గురించి అవగాహన కల్పించారు. సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు.

## ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోట మేజర్‌న్యూస్ :** మండలం లోని విద్యానగర్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో 1996 - 2000 మధ్య చదివివిన విద్యార్థుల సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్, కళాశాల సంచాలకులు వి.విజయకుమార్ రెడ్డి,ఏ.కే వీ.రెడ్డి, అచ్చిరెడ్డి హాజరు అయ్యారు. పూర్వ విద్యార్థులు అమెరికా ఫ్రాన్స్ , ఆస్ట్రేలియా, సింగపూర్, ఇండియాలో ని వివిధ భాగాల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.కరస్పాండెంట్ రామ్ కుమార్ రెడ్డి పూర్వ విద్యార్థులను అభినందించారు.

# 500 మంది భక్తులకు ఉచితంగా షిరిడి యాత్రకు ఏర్పాట్లు

**- అభయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరం లోని కట్టమంచి నందు గల అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 వ యాడాది శిరిడీ యాత్రను ఈనెల 20వ తేదీన చేపడుతున్నట్లు అభయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఆలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షిరిడి యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడీ యాత్రను 500 మందికి ఉచితంగా తమ ట్రస్టు ద్వారా కల్పించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ నేపథ్యంలో ఈనెల 20వ తేదీ ఆదివారం యాత్రను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో పాటు జిల్లా అధికారులు టిడిపి నేతలతో ఘనంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు చిత్తూరు నుండి ఈ యాత్ర ప్రారంభమై 10 గంటలకు తిరుపతి చేరుకుంటుందని అనంతరం ట్రైన్ ద్వారా యాత్రికులు షిరిడికి బయలుదేరి వెళ్తారని తెలిపారు. ప్రధానంగా వృద్ధులు, పేదలు. శిరిడి యాత్రకు ఆరోగ్య, ఆర్థిక సమస్యలు కారణంగా వెళ్ళలేని వారికి ఈ అవకాశం కల్పించడం జరిగిందని 21వ తేదీన షిరిడికి చేరుకుని షిరిడి సాయినాథుని దర్శించుకున్న అనంతరం రెండు రోజులపాటు సమీప ప్రాంతంలో గల ప్రధాన ప్రదేశాలను కూడా దర్శించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అలాగే 24న షిరిడి నుండి బయలుదేరి 25వ తేదీన యాత్రికులు చిత్తూరుకు చేరుకుంటారని స్పష్టం చేశారు. ఈ యాత్రను అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20న కట్టమంచి నందు గల అపార్ట్మెంట్స్ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,షిరిడి యాత్ర కొనసాగుతుందన్నారు. చిత్తూరు నగర ప్రజలు ప్రతి ఒక్కరు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభయ సాయి ట్రస్టు సభ్యులు కృష్ణమూర్తి, మణి, దివాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళన



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకై సమ్మెకు తోడు పారిశుద్ధ్య కార్మికులు కూడా దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలపై సమ్మె బాట పట్టినా స్పందించక పోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది, కార్మికుల సమ్మెతో పురపాలక సంఘంలో సమస్యలు తీష్ట వేస్తున్న పట్టించుకోక పోవడం విడ్డూరమని నాయకులు ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, సిఐటియు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, మున్సిపల్ కార్మిక సంఘం కమిటీ సభ్యులు గూడూరు మణి, అల్లం శాంతివర్ధన్, గుర్రం రమణయ్య, కె పోలయ్య, ఎస్కె నయీం, సిహెచ్ సుబ్బారావు, ఎస్ కామేశ్వరరావు, ఒ వరలక్ష్మీ, డి మణెమ్మ, కె నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** తిప్పగుంట పాలెం పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా ఎన్నికైన దువ్వూరు రాజశేఖర్‌రెడ్డిని పిఎసిఎస్ సీఈఓ రామానాయుడు మరియు సంఘ సిబ్బంది కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం తిక్కవరం (చిన్నకట్టువపల్లి) గ్రామంలోని దువ్వూరు స్వగృహంలో కలసిన పిఎసిఎస్ సిబ్బంది బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా సంఘంలో లావాదేవీలు రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో తిక్కవరం సర్పంచ్ ఓడూరు సతీష్ రెడ్డి ఉప సర్పంచ్ ఆవుల ప్రభాకర్‌యాదవ్ బిసి సెల్ నాయకులు మేకల కుమార్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు నోట్ బుక్స్ పంపిణీ



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోలిరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సూళ్లూరుపేట లోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ బిస్కెట్స్ లయన్స్ క్లబ్ సహకారంతో అందించడం జరిగింది. మరియు లయన్స్ క్లబ్ సభ్యురాలు హేమలత మనవరాలు సంజన పుట్టినరోజు సందర్భంగా ప్లేట్లు గ్లాసులు కూడా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మా లయన్స్ క్లబ్ వారు పేద విద్యార్థులను గుర్తించి వారికి విద్య పరంగా విద్య పరికరాలను అందించడం జరుగుతున్నది. ఇలాంటి కార్యక్రమాలు మా చేతనైనంతవరకు మేము చేస్తూ ఉన్నామంటూ లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా లైన్స్ క్లబ్ రీజినల్ సెక్రటరీ ఆదిశేషారెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ లలిత, సెక్రటరీ అరుణకుమారి,లైన్స్ క్లబ్ సభ్యులు అప్పారావు, రాధాకృష్ణరావు,హేమలత,అంకులరావు,సంగీత స్కూల్ టీచర్స్ ప్రసన్న,రమ,తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో మెడికల్ క్యాంపు



**వాకాడు, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మెడికల్ డిపార్ట్మెంట్ వారు మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి 30 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా ప్రైమరీ హెల్త్ చెకప్ తప్పనిసరిగా చూసుకోవాలని తెలియజేశారు. మారుతున్నటువంటి పర్యావరణం బట్టి మన జీవన విధానాన్ని ఎలా క్రమబద్ధంగా అలవర్చుకోవాలి అని వివరించారు. వేళకు ఇంటి భోజనం తప్పకుండా చేయాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేసి అధిక ఒత్తిడి నుంచి బయటపడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, మండల తాసిల్దార్ ఎస్.రామయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పలగాటి భాస్కర్ రెడ్డిని కలిసిన ఏఎంసీ చైర్మన్



**కోట మేజర్‌న్యూస్:** వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్ సతీమణి మత్రి ప్రమీల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి, మత్రి ప్రమీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,జిల్లా రైతు విభాగం కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్న పాలెం సర్పంచ్ మధు యాదవ్,కోట ఎంపీటీసీలు దారా సురేష్, శంషుద్దీన్, పోలమ్మ ,కోట మండలం సోషల్ మీడియా కో కన్వీనర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్



**తడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లో సాయి కీర్తి హోండా షోరూం ఎదురుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు ఇతర మొక్కలు తీయగాలతో వేపుగా ట్రాన్స్ఫారంకు అల్లుకొని ఉన్నాయి. దీంతోపాటు కరెంటు తీగలకు ఈ తీగలు పాక డంతో ఆ ప్రాంతంలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓం శక్తి ఆలయంలో ఆడి ఉత్సవాల ప్రారంభం



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసియున్న మేల్మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆలయంలో ఆడి మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు విశేషమైన పూజలు జరిగాయి. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఉత్సవాల నందు పాల్గొని ఆలయ వారి ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్న పేదలకు పనిముట్లు, కుట్టుమిషన్లు, గ్యాస్‌స్టవ్లు, రైతులకు స్ప్రేయర్లు, మహిళలకు రోజువారి జీవనం సాగించుటకు ఇడ్లీ పాత్రలు, వస్త్ర దానం తదుపరి 750 మందికి అన్నదానం, వివిధ రకములైన ప్రసాదములు భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మరువత్తూర్ ఆదిపరాశక్తి ప్రచార కమిటీ అధ్యక్షులు గంగాధరం యోగ అధ్యక్ష సుబ్రమణ్యం జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాపతి టీటీడీ ఆలయ అధికారులు వెంకటరమణ , గుణశేఖర్ ఆలయ కమిటీ నిర్వాహకులు ,యువజన సభ్యులు, పెద్ద సంఖ్యలో ఓం శక్తి భక్తులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి తిరుపతి రాక... కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

## బందోబస్తు పై అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 19వ తేదీ శుక్రవారం తిరుపతికి రానున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సీఎం బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ఉదయం 11గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. తిరిగి సాయంత్రం ఐదు గంటల పది నిమిషాలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి విజయవాడకు బయలుదేరి వెళ్తారు. అప్పటివరకు తిరుపతిలో జరిగే పలు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటున్న నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**బందోబస్తు వివరాలు...** నలుగురు ఏఎస్పీలు, పదిమంది డిఎస్పీలు, 41 మంది సీఐలు, 73 మంది ఎస్ఐలు, ఏఎస్ఐఎల్‌తో పాటు హెడ్ కానిస్టేబుళు 288 మంది, పోలీస్ కానిస్టేబుల్ 490 మంది, మహిళా కానిస్టేబుల్స్ 86 మంది, హొంగార్డులో1 53 మంది చొప్పున బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. సీఎం పర్యటనకు మొత్తం 1149 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తిరుపతికి వచ్చినప్పటి నుండి తిరుగు ప్రయాణం అయ్యేంతవరకు డేగ కన్ను నిఘాపెట్టాలని ఆదేశించారు. బందోబస్తు విధుల్లో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని, హనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పర్యటనలో ఎలాంటి చిన్న పొరపాట్లు కూడా తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. ఇప్పటికే ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలలో రోడ్డు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీం స్పెషల్ పార్టీ పోలీసులతో అడు గడుగునా తనిఖీలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు వెంకట రావు, రవి మనోహర చారి నాగభూషణ రావు, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# కన్న కొడుకు చేతిలో తల్లి హత్య

### అక్రమ సంబంధం వద్దని మందలించిన కుమారుడు.. కొనసాగించడంతోనే హత్య

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కన్నతల్లి అక్రమ సంబంధాన్ని ప్రశ్నించిన కుమారుడు మాటలు వినకుండా యధావిధిగా కొనసాగిస్తుండడంతో తీవ్ర మనస్థాపం చెందిన కుమారుడు తల్లి శారదను పిడుగులు బుద్ధి హత్య చేసిన సంఘటన అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సిఐ రామకృష్ణార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొడుకు చేతిలో హత్యకు గురైన తల్లి సంఘటన శుక్రవారం జరిగిందని అలిపిరి సిఐ రామ్ కిషోర్ తెలియజేశారు. వివరాలిలా ఉన్నాయి. మృతురాలు శారద రేణిగుంట రోడ్డులోని మారుతి షోరూంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. శారద భర్త సురేష్ జీవనోపాధి కోసం కువైట్‌కి వెళ్లారు. భర్త నుంచి శారదకు ఆదరణ కరువు కావడంతో ఇద్దరు కుమారులను తీసుకొని తిరుపతికి చేరుకుంది. మృతురాలు మండలం మొటి



మల్లెల పంచాయతీ నగరి గ్రామానికి చెందిన వారు. తిరుపతి జిల్లా చిన్న గొట్టికల్లు మండలం కోటబైలు పంచాయతీ, నల్ల ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన సురేష్ తో వివాహం జరిగిందని తెలియజేశారు. సురేష్ కువైట్ లో ఉండగా శారద తన ఇద్దరు కుమారులతో కలిసి గొల్లవానికుంటలో నివాస ఉంటున్న అందరూ. సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎస్.వి.మెడికల్ కళాశాలకు తరలించారు.

### చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి

# మాతృవియోగం

### మాతృమూర్తి లక్ష్మీ భారతి అమ్మ పార్టీవదేహానికి నివాళులర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి





**తిరుపతి బ్యూరో/చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృ మూర్తి లక్ష్మి భారతి అమ్మ వయోభారంతో శుక్రవారం వైకుంఠ ప్రాప్తి పొందారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి పాకాల మండలం పులివర్తి వారి పల్లికి చేరుకొని లక్ష్మి భారతి అమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పులివర్తి నాని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మి భారతి అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# అనుమానాస్పద స్థితిలో గర్భిణీ మృతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** అనుమానాస్పద స్థితిలో గర్భిణీ మృతి చెందిన ఘటన కుప్పం మండల పరిధిలోని డి.అగ్రహారం గ్రామంలో చోటుచేసుకుంది.మృతురాలు నెలల గర్భవతి కావడం ప్రజలను కలవర పరిచింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వివరాల్లోకి వెళితే డి.అగ్రహారం గ్రామానికి చెందిన ఇంద్రజ (25) అనుమానాస్పద స్థితిలో గురువారం మృతి చెందింది. ఏడేళ్ల క్రితం ఇంద్రజకు తన మేనమామ అయిన పెరుమాల్ తో వివాహమైంది.వీరికి ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం ఇంద్రజ ఏడు నెలలు గర్భవతి. పెరుమాళ్ కత్తర్ దేశంలో ఉంటున్నాడు. గురువారం ఈమె ఇంటిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని..ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.అయితే మృతురాలిని గ్రామానికి చెందిన సత్యకుమార్(సతీష్) కథ మార్చి, ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని మృతురాలి బంధువులు ఆరోపిస్తూ, కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి, తమ బిడ్డ మరణానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసన తెలిపారు. పోలీసులు వారికి నచ్చుజెప్పి, కేసును విచారించి న్యాయం జరిగేలా చూస్తామని కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య హామీ ఇవ్వడంతో మృతురాలి బంధువులు నిరసన విరమించారు.












## సైన్స్ సెంటర్‌లో ఘనంగా అంతరిక్ష వారం-2025

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** అంతరిక్ష వారం 2025 దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రీజనల్ సైన్స్ సెంటర్ నందు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్ నెహ్రూ అధ్యక్షతన చెన్నైలోని స్పేస్ కిడ్స్ ఇండియా సహకారంతో ఉపగ్రహ తయారీ పై అవగాహన కోసం వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు 17,18 తేదీలలో (గురు,శుక్ర వారం) రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించారు.మొదటి రోజు ఖగోళ శాస్త్రం ఉపగ్రహ భావనలు, నీటి రాకెట్ ప్రయోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉపగ్రహాలు ఎలా పనిచేస్తాయో వాటి నిర్మాణ రూపం కల్పన అలాగే వాటికి శక్తినిచ్చే ముఖ్యమైన ఎలక్ట్రానిక్లను పాల్గొనేవారు అన్వేషించారు.విద్యార్థి బృందాల ఉత్కంఠ భరితమైన నీటి రాకెట్ ప్రదర్శన రోజుకు ఉత్సాహాన్ని జోడించింది.ప్రొపర్షన్ మరియు ఏరో డైనమిక్స్ సూత్రాలను దృశ్యమానంగా వివరిస్తుంది.రెండవ రోజు శుక్రవారం డేటా సేకరణ కోసం స్మార్ట్ ఉపగ్రహాలను అసెంబుల్ చేయడం, కోడింగ్ చేయడం పై అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా తేమ, ఉష్ణోగ్రత వంటి వాతావరణ పారామితులను కొలవడానికి సెన్సార్లతో కూడిన ఫంక్షనల్ మోడల్ ఉపగ్రహాలను అసెంబుల్ చేయడంలో విద్యార్థులు నిమగ్నమయ్యారు.నిజ సమయ డేటాను సేకరించి ప్రాసెస్ చేయడానికి వారి పరికరాలను ప్రోగ్రామింగ్ చేశారు. దీంతోపాటు చంద్రునిపై దిగడాన్ని గౌరవించడం మరియు శాస్త్రీయ ఉచ్చుకతను పెంపొందించడం పై అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా విస్తృత అంతరిక్ష మరోచోడలో భాగంగా ఈ వర్క్ షాప్ చంద్ర అన్వేషణ యొక్క స్మారక మైలురాయికి నివాళులర్పించింది. కార్యక్రమంలో భాగంగా వర్క్ షాప్ లో పాల్గొని తమ ప్రతిభను చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## సిపిఐ శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శిగా గోపి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శిగా రోద్ద గోపి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకంతో రాబోయే ఈ మూడు సంవత్సరాల కాలంలో పట్టణంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి కార్మిక కర్షక ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని. పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తామని అని తెలిపారు. ఈ మహాసభలలో తీర్మానం చేసి పట్టణ కార్యదర్శి తో పాటు 12 మందితో నూతన కమిటీ ఎంపిక చేసిన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మురళి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ గురవయ్యకి ధన్యవాదాలు తెలియజేశారు.

## దివిపాళెం పాఠశాలకు స్టేషనరీ అందచేత

**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ గూడూరు ఆధ్వర్యంలో కొణిదల మునిరామయ్య జ్ఞాపకార్థం దివిపాలెం ఎంపీపీ స్కూల్‌కి 20వేల రూపాయలు విలువచేసే ఆరు స్టేషనరీ రాక్స్ అందించారు.శుక్రవారం ఉదయం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తున్న కుమారులను అభినందించారు. ఈ సందర్భంగా దాతలైన కొణిదల ముని భాస్కర్ మరియు రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మునిగిరీష్ మాట్లాడుతూ మా తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సమాజానికి ఉపయోగపడే ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని, అలాగే ఈ సంవత్సరం ఈ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారని వారికి బుక్స్ ని పెట్టుకునేందుకు ఎటువంటి సౌకర్యం లేదని ప్రధానోపాధ్యాయులవారు తెలియజేయగా, పిల్లలకు ఎంతో ఉపయోగపడే ఈ ఆరు రాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ సీనియర్ సభ్యులు బి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం అభినందించ తగిన విషయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎన్ మోహన్ దాస్ మాట్లాడుతూ ఈ స్కూల్లో పిల్లలకు ఎంతో అవసరమైన ఈ రాక్స్ ను అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మా స్కూల్ కి మీ రోటరీ క్లబ్ ద్వారా ఒక ఆర్ఓ( వాటర్ ప్యూరిఫైయర్) ప్లాంట్ ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ మల్లు విజయకుమార్ రెడ్డి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కుమార్, రోటరీ సభ్యులు ఎన్ బాలకృష్ణంరాజు, బివి శ్రీధర్‌రెడ్డి, ఎన్‌వి రత్నం, టి సురేష్ రెడ్డి, టీవీ రవికుమార్, జి జి నాయుడు, పి.నిరంజన్ రెడ్డి, ఎం.శ్రీధర్ నాయుడు, పి. రవీంద్రారెడ్డి, ఎంసీ మల్లయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీజ 11వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు

- రూ13.01 కోట్ల తో 54951 మంది మహిళా సభ్యులకు బోనస్ రూపంలో పంపిణీ
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళా సాధికారతకు అనేక అవార్డులు
- సాధారణ గ్రామీణ పాల ఉత్పత్తిదారులే బోర్డు అఫ్ డైరెక్టర్లగా అనేక మార్గాలలో ముందంజలో
- విభిన్నంగా పశు సంరక్షణ కొరకు అనిమల్ హెల్త్ కిట్ ప్రారంభం



**కుప్పం, మేజర్ న్యూస్:** శ్రీజ మహిళా పాడి ఉత్పత్తుదారుల సంస్థ 11వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 వ ఆర్థిక సంత్సరంనికి సంబంధించి 13.1 కోట్ల రూపాయలు మహిళా పాడి ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమంను జులై 17 వ ద్రవిడియన్ యూనివర్సిటీలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పలూరు మాట్లాడుతూ శ్రీజ సంస్థ 2014 వ సంవత్సరంలో ఎన్ డిడి బి డైరీ సర్వీసెస్ యొక్క మద్దతు, సహాయ సహకారాలతో కేవలం 27 మందితో చిత్తూర్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. శ్రీజ కేవలం ఒక పాల సేకరణ చేసే సంస్థ లాగ కాకుండా సాధారణ గ్రామీణ పాల ఉత్పత్తిదారులే బోర్డు అఫ్ డైరెక్టర్లగా అనేక మార్గాలలో ముందంజలో ఉంది శ్రీజ మహిళలకు ఒక స్ఫూర్తి లాగ నిలిచిందన్నారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళా సాధికారతకు అనేక అవార్డులను అందుకున్నది అని తెలిపారు. మహిళల బ్యాంకు ఖాతాలకు పాల బిల్లులు నేరుగా జమవడం, ప్రతి అంశంలో పారదర్శకంగా ఉండడం, అలాగే మహిళకు శాస్త్రీయంగా సిద్ధమైన పోషకాహారం, పశు సంరక్షణ పద్ధతులు పైన ఎప్పటికి అప్పుడు అవగాహనకలిపించడం జరుగుతుంది అని తెలిపారు. శ్రీజ సంస్థ తన మహిళా సభ్యులతో 10 సంవత్సరాల ప్రయాణంలో చాలా మైలురాయులని చూసింది. - శ్రీజ ఈ 11వ సంవత్సర వార్షికోత్సవ సందర్భంగా శ్రీజ మహిళా యజమానులకు మరిఎన్నో నాణ్యమైన సర్వీసులు అందించాలని దృఢ సంకల్పంతో ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 13.01 కోట్ల రూపాయలు, 54,951 మంది మహిళా సభ్యులకు బోనస్ రూపంలో అందించడం జరిగింది.అలాగే వినూతనంగా విభిన్నంగా పశు సంరక్షణ కొరకు అనిమల్ హెల్త్ కిట్ రూపొందించడం జరిగిందని బోనస్ లో భాగంగా 54951 మందికి పంపిణి జరగడం జరిగిందన్నారు.అలాగే ప్రతి నెల పాల బిల్లుల రూపంల లక్షకు పైగా డబ్బులు అందుకుంటున్న శ్రీజ మహా లక్ష్మిలను సత్కరించడం జరిగింది. ఈ 11వ వార్షికోత్సవ సందర్భంగా బోనస్ రిలీజ్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిధులు డాక్టర్.సి.పి.దేవానంద్ ,మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ డి డి బి డైరీ సర్వీసెస్,డాక్టర్,రఘు మల్లెగౌడ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్ డి డి బి డైరీ సర్వీసెస్,శ్రీ జయాతీర్థ చారీ, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మదర్ డైరీ, శోభన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ అఫ్ మార్కెటింగ్ ఐఐఎల, ఎం దొరస్వామి, వైస్ ఛాన్సలర్, ద్రవిడియన్ యూనివర్సిటీ,కుప్పం శ్రీదేవి ఛైర్పర్సన్ ఆఫ్ శ్రీజ, తిమ్మప్ప సుర, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫ్ శ్రీజ,బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.






## పేదలను ధనికులుగా చేయడమే బంగారు కుటుంబం పథకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బంగారు కుటుంబం పేదవారిని ధనికులుగా తీర్చిదిద్దే దిశగా రూప కల్పనే ఈ బంగారు కుటుంబం ముఖ్య ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసు కున్నటువంటి పి 4 బంగారు కుటుంబం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి 12,15 వ సచివాలయంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మాట్లాడుతూ దారిద్య్రరేఖకు దిగువ భాగాన ఉన్నటువంటి కుటుంబాలను ధనికులుగా తీర్చిదిద్దడమే ఈ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ధనికులుగా ఉన్నటువంటి వ్యక్తులు పేదవారిని సంపన్నులు చేసే దిశగా ప్రయత్నం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 15 రోజులుగా ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వాడవాడలా తిరుగుతూ ఒక సంవత్సరం పరిపాలన గురించి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో చేపట్టినటు వంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ వారి సమస్యలను ఎప్పటి కప్పుడు గుర్తించి వారికి సకాలంలో తగిన న్యాయం చేసే దిశగా అడుగులు వేయడం జరిగింది. ఎప్పటికప్పుడు అధికారులను సమయత్వం చేస్తూ ముందుకు పోవడం జరిగింది శ్రీకాళహస్తి పట్టణం పరిసర ప్రాంతాల్లో రౌడీయిజ్యాన్ని అనగదొక్కే దిశగా రూపకల్పన చేసినటువంటి చరిత్ర శాసన సభ్యులు సుధీర్ రెడ్డిదే అని వృద్ధులు వికలాంగులు వితంతువులు పెంక్షన్లను సకాలంలో అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సందర్భంలో వాటిని సచివాలయం సిబ్బంది ద్వారా శాసన సభ్యులు సుధీర్ రెడ్డి ప్రతి మాసం పర్యవేక్షించడం, రాబోవు ఒకటి రెండు మాసంలో నూతన వచ్చే దిశగా రూపకల్పన చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే దిశగా సచివాలయం సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పర్చూరు వివేక్ గౌడ్, కోరా రాకేష్, షేక్ మస్తాన్,షేక్ అబ్దుల్ కరీం, షేక్ జహీర్ అహ్మద్, నరేంద్రబాబు, అడ్మిన్ చంద్రమ్మ, వీఆర్వో మునిగోపాల్, మెప్మా సిసి దివాకర్, మహిళా పోలీస్ దివ్య, ఏఈ గురు ప్రసాద్, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డ్రైవర్లుతో జాగ్రత్త....

**- చూశారా జనసేన పార్టీ నాయకురాలు పరిస్థితి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు. అధికారులు. ఎవరిని ఎక్కడ పెట్టాలో అక్కడే పెట్టండి. లేదంటే ప్రమాదమే జరుగుతుంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు. అధికారులు మీరు పాటించ వలసిన అంశాలు చాలా ఉన్నాయి. చాలా జాగ్రత్తలు తీసుకుని మీరు నిత్యం ప్రయాణించాలి. లేదంటే మీ రాజకీయ భవిష్యత్తు సర్వ నాశనం అయిపోతుంది. మీరు పర్సనల్ గా కారు డ్రైవర్ గాని, పిఏలనుగాని, వారిని ఎంత వరకు పని చేయించుకుంటే అంత వరకు మంచిది. మీరు ఎక్కడుకు పోతే అక్కడికి వారిని తోడుకు పోవడం, అక్కడ విషయాలు వేరే వాళ్ళకి సమాచారం అందించడం. అదే మీరు చేసిన పొరపాటు. డ్రైవర్ ను కానీ పిఏలను ఎక్కడికి తీసుకు పోవాలో అక్కడికి తీసుకుపోవాలి అంతేకానీ మీ పర్సనల్ రాజకీయలల్లోకి వారికి చోటు ఇవ్వకూడదని తెలుస్తున్నది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎట్ల బడితే అట్లా వాళ్లని ఇళ్లల్లోకి రానిచ్చి మన పర్సనల్ విషయాలు ఎదుటి వారికి చేరవేసి పరిస్థితి దాపురించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలొ ఓ నాయకురాలుకి జరిగిన యదార్థ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించింది. డ్రైవర్ కు, పిఎలకు వాళ్ల పనులు ఎంత వరకు ఉంటాయో అంత వరకు వాడు కోవలి తప్ప. అంతేకానీ రాజకీయ విషయాలు గురించి మాట్లాడడం కోసం వాళ్ళ దగ్గరికి తోడుకు పోవడంతో కొన్ని విషయాలు బయట పడటంతో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అందుకు సాక్ష్యమే రాజకీయంగా బలైన ఓ నాయకురాలు పరిస్థితి. అంతేకాదు. డ్రైవర్ పనిచేయకుండా కొన్ని పర్సనల్స్ పనులల్లో జోక్యం చేసుకోవడం వల్ల ఈరోజు ఆ యువకుడు చని పోవడం జరిగింది. ఆ కుటుంబం ఏమై పోవాలి. చూశారా. దయవుంచి డ్రైవర్ చేసే పని డ్రైవర్ చేయండి పిఏలు చేసే పని పిఏగా చేయండి అంతేకానీ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఇలాంటి సమస్యలు తలెత్తవని నియోజకవర్గంలో పలువురు ప్రజలు చర్చించు కుంటున్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ద్రౌపతి సమేత ధర్మరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 వ సంవత్సరం జామా ఖర్చుల వివరాలు: కంకణాలు ద్వారా 624500, 312000 హుండీలు ద్వారా 75588 విరాళాలు,ఉభయదారుల కట్టడం ద్వారా0 616295 ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు ఖర్చు ఆదాయం. 003883 ఖర్చు. 708513 మిగులు 295370 ఆలయ బ్రహ్మోత్సవాలకు ధన రూపేణ,వస్తు రూపేణ సహాయ సహకారాలు అందించినటు వంటి గ్రామ ప్రజలకు,ఉభయధరులకు అందరికీ పేరు పేరునా ధన్య వాదములు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవియాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్ ఉప కోశాధికారి సాయి రాయల్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కలర్స్ డే వేడుకలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీనరసింహ పాఠశాలలో శుక్రవారం ఘనంగా కలర్స్ డే వేడుకలు జరిగాయి ఎల్ కె జి, యుకేజీ విద్యార్థులు తరగతి గదులలో పచ్చని రంగులతో పండ్లు, కూరగాయలు,ఆకులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత వేలికితీయడానికి, విభిన్న సమస్యల పరిష్కారానికి ఈ రకమైన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక అంశాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, పురుషోత్తం, వెంకటేష్, ఉపాధ్యాయులు సౌమ్య, మమత, లీలావతి, విద్య, హంస, పాల్గొన్నారు.

## మామిడి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి



**కార్వేటినగరం మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ అన్ని విధాల ఆదుకోవాలని గంగాధర్ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుమార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చించిన తర్వాత, గిట్టుబాటు ధర కేజీకి 8 రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీని కలిపి మొత్తం కేజీకి 12 రూపాయలు ఇచ్చే విధంగా ప్రకటించడం జరిగింది, అయితే నిన్నటి రోజు గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం, అన్నూరు వద్దగల ఏసీబీ ఫ్రూట్ జ్యూస్ ఫ్యాక్టరీ వారు రైతులకు కేజీకి 5 రూపాయలు మాత్రమే ఇస్తామని ప్రకటించిడంతో మామిడి రైతులు ఆవేదన చెందుతున్నారు, మామిడికి ప్రభుత్వం వారు మరియు జిల్లా కలెక్టర్ వారు ప్రకటించిన కనీసం గిట్టుబాటు ధరను కూడా ఫ్యాక్టరీ యాజమాన్యాలు ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందుతున్నారు, దీని మీద రాష్ట్ర ప్రభుత్వము మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ వారు వెంటనే స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చించి రైతులకు ప్రకటించినటువంటి గిట్టుబాటు ధర 8 రూపాయలని ఫ్యాక్టరీ యాజమాన్యాల నుండి , 4 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం ద్వారా ఇప్పించవలసినదిగా కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నాము.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థలో 13 మంది విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో శుక్రవారం 13 మంది సర్టిఫికెట్లు పరిశీలించినట్లు డైట్ ప్రిన్సిపాల్, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 91 గవర్నమెంట్ కళాశాల, 103 మంది ప్రైవేట్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంది ఇందులో భాగంగా శుక్రవారం 13 మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ పరిశీలించారు, దీనిలో కార్వేటినగరం డైట్ తెలుగు మీడియం 5, ఇంగ్లీష్ మీడియం 4 అదేవిధంగా ప్రైవేట్ కళాశాలకు తెలుగు 2 ఇంగ్లీష్ 2 సర్టిఫికెట్ పరిశీలించి అలాట్మెంట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దామోదర్ రావు, అధ్యాపకులు నాగరాజు నాయక్ దశరధుడు మునికృష్ణ సూపరిడెంట్ కృపావతి, శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## హామీల అమలు చేస్తూ అభివృద్ధిలో ముందుకు కూటమి : ఎమ్మెల్సీ బల్లి

**గూడూరు, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధిలో దూసుకు పోతున్నట్లు ఎంఎల్సి బల్లి కళ్యాణ్చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకానికి సంబంధించి 10 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విదంగా ఆగష్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు బరోసా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు మండలంలో ఎన్నో రోజులుగా ముందుకు సాగని పునపరివారి పాలెం రోడ్డు గురించి



పంచాయతీరాజ్ శాఖ అధికారులను అడిగిన ఎమ్మెల్సీ ఇప్పటికే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ దగ్గర నుంచి క్లియరెన్స్ రావడం జరిగిందని, కాబట్టి త్వరతగతిన అంచనాలు పూర్తి చేసి పరిపాలనా పరమైనకు అనుమతులకు పంపాల్సిందిగా అధికారులకు తెలియజేశారు. ఈ రోడ్డు వల్ల ఆరు గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రికి తెలియ,ఏశారు. మెగా పేరెంట్ టీచర్-మీటింగ్ సందర్భంగా చిలకూరు మండలం పారిచర్లవారిపా లెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు ఈ సందర్భంగా అక్కడ పిల్లలకు త్రాగునీటి వసతి లేదని, రోజు నీటి క్యాన్లు తెచ్చుకొని,ఆ నీటిని తాగుతున్నారని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. విద్యాశాఖ అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తమ పరిధిలోని పాఠశాలలను తరచుగా సందర్శిస్తే అక్కడ సమస్యలు తెలుస్తాయని ఎమ్మెల్సీ తెలిపారు. వెంటనే స్పందించిన జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ పారిచర్లవారి పాలెం గ్రామంలోని పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ కు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయడం జరిగింది. అందుకు గాను ఎమ్మెల్సీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయానికి 1.60 కోట్ల రూపాయలు మంజూరు చేసిన, తరువాత అదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చు అయినదని, దానికి సంబంధించిన నిధులను మంజూరు చేయవలసిందిగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ అడిగిన ఎమ్మెల్సీకి బదు లుగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జిల్లా పరిషత్ నిధులు నుంచి ఇవ్వలేమని, వీలు కాదని తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన మంత్రి జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారికి జిల్లా పరిషత్ నిధులు నుంచి 50 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. దీనితో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్సీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా వెంకటగిరి నియోజకవర్గం పరిధిలో వెంకటగిరి, డక్కిలి, సైదాపురం, బాలాయపల్లి మండల పరిషత్లకు ఒక్కో కార్యాలయానికి 1.60 కోట్ల రూపాయలు అంచనాలతో మంజూరు చేయించడం జరిగిందని వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయం పనులు మాత్రమే పూర్తి కాబడినవని, మిగిలిన డక్కిలి ,సైదాపురం, బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయాలు పనులు ఎందుకు అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్సీ సంబంధిత అధికారులను అడిగి త్వరగా అవి కూడ పూర్తి అయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేవారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లాల ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జె మోహనరావు, ఉమ్మడి నెల్లూరు జిల్లాల వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి

**– మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి, ముని రామయ్య**

**తొట్టంబేడు, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం పంచాయతీ పరిధిలో తంగళ్ళ పాలెం, ఎస్సీ, ఎస్టీ కాలనీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు ఎస్వీ వి నాయుడు, ముని రామయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ప్రజలను అడిగి తెలుసుకొని, ఇంకా నీకేమైనా సమస్యలు ఉన్నాయని, మా దృష్టికి తెలియపరిస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, వృధా పెన్షన్, గ్యాస్ సబ్సిడీ రుణాలు ప్రజలకు అందడంతో ప్రతి ఇంట ఆనందంతో సంతోషంగా ఉంటున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి యువనాయకులు ఎస్సి వి దిలీప్, ఎస్సీ వి కిరణ్, సీనియర్ నాయకులు సర్పంచ్ శాఖమూరి చెంచు కృష్ణ నాయుడు, ప్రకాష్ నాయుడు, మోహన్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు సుధాకర్, నారాయణ యాదవ్, గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు, అంజూరు రఘురాం, ఇర్ల కిషోర్, ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, చందు, కయ్యూరి శివ, తదితర నాయకులు ఎస్సీవి అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి సహకరించండి

**– ఇంటింటి సర్వే చేపట్టిన మండల అధికారులు**

**పెనుమూరు, మేజర్న్యూస్:** మండలంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామా అభివృద్ధికి సహకరించాలని పెనుమూరు తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో నీలకంతేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెనుమూరు మండలంలోని చిప్పారపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పాల్యం యానాది కాలనీలో మండల అధికారులు ఇంటి ఇంటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో అభివృద్ధిలో వెనుకబడి ఉన్న పాల్యం కొత్తూర్ యానాది కాలనీ యందు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు , జనన ధ్రువీకరణ,గృహ వసతి లేని వారిని గుర్తించే వారికి కుటుంబం యొక్క అవసరాలను సామాజిక అవసరాలను ఈ సర్వే ద్వారా కల్పించడం జరుగుతుంది. ఈ ఇంటింటా సర్వే మొత్తం చిత్తూరు జిల్లాలో 10 మండలాలలో 10 గ్రామాల్లో మాత్రమే జరుగుతోంది తెలిపారు. సర్వే వివరాలను జాయింట్ కలెక్టర్ వారికి నివేదించడం జరుగుతుంది. ఈ సర్వే ను



ఎంపీడీవో, తహసిల్దార్ పెనుమూరు వారి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్సు లు జ్యోతీ స్వరన్, గణేష్, చార్వగాని పల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ జానకి రెవెన్యూ అధికారులు వీఆర్వో,గ్రామసర్వేయర్, స్ధానిక నాయకులు బాలాజీ నాయుడు, గంగాధరం నాయుడు, గిరిజన కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనా ఛాంపియన్షిప్‌లో విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ యోగా విభాగ విద్యార్థిని సైరేంద్రి దేహిరి యోగాసన చాంఫియన్ షిప్ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో నాల్గొవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వర్సిటీలో శుక్రవారం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా విభాగంలో ఎమ్మెస్సీ యోగా థెరఫి విద్యార్థి సైరేంద్రి దేహరి ఒడిశ్సాలో జరిగిన యోగాసన ఛాంపియన్ షిప్లో జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో నాల్గొవ స్థానం దిక్కించుకోవడం వర్సిటీకి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ రజినీ కాంత్ శుక్లా, యోగా విభాగాధిపతి డాక్టర్ తపన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్లాసికల్ నృత్య ప్రదర్శనలో ఎంజీఎం విద్యార్థికి ప్రతిభా పురస్కారం




**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** నెల్లూరులో జరిగిన శ్రీకృష్ణ కల్చరల్ అండ్ ఈవెంట్ నిర్వహించిన ప్రోగ్రాంలో శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ విద్యార్థిని ఏ. హను శ్రీ ధన్విత సెకండ్ క్లాస్ క్లాసికల్ నృత్య ప్రదర్శనలో రాణించి ప్రతిభా పురస్కారం, మెమెంటో మరియు సర్టిఫికెట్ అందుకుంది. ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ హను శ్రీ. ధన్వితని ఆశీర్వదించి క్లాసికల్ నృత్య ప్రదర్శనలో ఇంకా ముందుకు వెళ్లాలని భారతదేశ సాంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ మన భారతీయ క్లాసికల్ నృత్య ప్రదర్శనను అన్ని దేశాల్లో విస్తృతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో అర్చక వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు, రాహుకాల సమయంలో దంపతుల మధ్య మరిన్ని కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర నుంచి కాకుండా తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానంతరం భక్తులందరికీ ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## హంద్రీనీవా కాలువ దురాక్రమణ అనే ప్రచారం అవస్తవం

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కుమ్మరి నత్తంపంచాయతీ పలమనేరు రోడ్డు లో ఉన్న ఐటిఐ కాలేజ్ వద్ద గల హంద్రీనీవా కాలువ దురాక్రమనకు గురవుతున్నదన్న అసత్య ప్రచారం పై భూమి యజమాని శుక్రవారం విలేకరితో మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు సర్వే అధికారులు సమక్షంలో ఎవరు ఐతే రెండు రోజుల క్రితం హంద్రీనివా కాలువ భూ అక్రమణ గురి అయిందని , కొంతమంది ప్రచారం చేశారొ వారిని కుమ్మరనత్తం గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలురైతుల ఆధ్వర్యంలో పూర్తిగా సర్వే నిర్వహించగా సర్వేనెంబర్ 316 పైకి 5.5 ఎకరాలు భూమి హంద్రీ నివా కాలువ కు వదలి ఉన్నదని, ఈ సర్వేలో కొలిచిన కొలతలు సరి ఐనవని రెవిన్యూ సర్వే అధికారులు అందరికి కొలిచి చూపించారుకావున ప్రజలు దయచేసి మాపై హంద్రీ నివా కాలువ ఆక్రమణ వంటి బూటకపు అసత్య ప్రచారం లను నమ్మవద్దని ప్రజలకు పత్రిక ల వారికి ఈ విషయాన్నీ తెలియజేస్తున్నామన్నారు.



# సద్దుమణిగిన శ్రీకనకదుర్గమ్మ దేవాలయ వివాదం



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం వద్ద గలశ్రీ కనకదుర్గమ్మ దేవాలయానికి సంబంధించిన వివాదం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో వివాదం సద్దుమణిగినట్లు తెలిసింది."శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం మాది కాదు, మనది ,మన అందరిదీ" అని సింగుల వర్గం ప్రకటించింది. గ్రామస్తులు, సింగులు ఒకే మాటపై నిలబడటంతో సమస్య పరిష్కారమైంది. తమ వర్గంలో కొందరి స్వార్థ ప్రయోజనాలే ఈ ఆలయ వివాదానికి కారణమనిసింగులు స్పష్టం చేశారు. నేటి నుంచి ఐదు రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఇరువర్గాలువారు సిద్ధమయ్యాయి."మేము, గ్రామస్తులం కలిసి ఐదు రోజులపాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటాము" అనిఇరువర్గాలు వారు ప్రకటించారు. ఈ సమస్యగత ఆరు నెలలుగా చంద్రగిరిలో నెలకొన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ వివాదంనేటితోసద్దుమణిగింది.జె కె రాజేష్ సింగ్,జి. నందు సింగ్,జె పి గాంధీ సింగ్,జె పి వినోద్ సింగ్,జె పి పవన్ సింగ్ వంటి సింగుల ప్రతినిధులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు సమక్షంలో ఇరువర్గాల మధ్య ఒప్పంద పత్రం కుదిరింది. "శ్రీ కనకదుర్గమ్మ ఆలయం మాది కాదు, మనది %-% మన అందరిదీ" అని సింగులు ప్రకటించారు. ఈ మాటలు గ్రామస్తులలో సంతోషాన్ని నింపాయి. ఈరోజు శుక్రవారం నుండి మంగళవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న అమ్మవారి ఉత్సవాలను గ్రామస్తులతో కలిసి ఘనంగా జరుపుకుంటామని సింగులు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ నిర్ణయానికిఅంగీకరించారు.లిచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమర్ధవంతమైన నిర్ణయంతో అమ్మవారి ఆలయ వివాదం పరిష్కారం... చంద్రగిరి మండలం, శ్రీనివాసమంగాపురం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అమ్మవారి ఆలయంపై చెలరేగిన వివాదం ఎట్టకేలకు సద్దుమణిగింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవ, సమర్థవంతమైన జోక్యంతో ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమైంది అని గ్రామస్తులు తెలిపారు. సింగుల వర్గం, స్థానిక గ్రామస్తుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఎమ్మెల్యేనాని తగ్గించి,ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్నికనుగొనడంలో కీలక పాత్రపోషించారు. ఇకపై సింగులు మరియు గ్రామస్తులు కలిసిమెలిసి అమ్మవారికి పూజలు నిర్వహించుకుంటామని గ్రామస్తులు సంతోషంగా ప్రకటించారు. ఎటువంటి సమస్యలు లేకుండా, సామరస్య పూర్వకంగా ఈ వివాదాన్ని పరిష్కరించినందుకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృషిని గ్రామ ప్రజలు, పెద్దలు అభినందించారు.

## కొండేపాటికి నాయకుల ఘన సన్మానం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆద్వర్యంలో పారిశ్రామిక వేత్త సీనియర్ టీడీపీ నాయకుడు కొండేపాటి గంగప్రసాద్ని ఘనంగా సన్మానించారు. శుక్రవారం మద్యాహ్నం గంగాప్రసాద్ స్వగృహంలో నియోజకరవ్గంలోని నామినేటెడ్ పదవులను పార్టీ కోసం నాయకులు కార్యకర్తుల పడిన కష్టానికి గుర్తుగా పదువులు ఇప్పించిన గంగాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.చిల్లకూరు, కోట, వాకాడు మండలాలకు చెందిన నాయకులు పదువులు పొందిన వారిచే గంగాప్రసాద్, తాన%శీ%కి నానాజిని కలిసి భారీ గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా వాకాడు ఎఎంసి చైర్మన్ మర్రి ప్రమీల, కోట ఎంపిటిసి దార సురేష్ గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు లోకేష్ బాబు సూచనలకు అణుఎగుణంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను "సుపరిపానలకు తొలి అడుగు" ద్వార ప్రజల వద్దకు తీసుకెళ్లుతున్నట్లు తెలిపారు. కోట ఎంపిటిసి బిట్-1 దారా సురేష్ సతీమణి ప్రమీల వాకాడు %ూవీజ% చైర్మన్ ఎన్నిక అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎఎంసి చైర్మన్ పదవుల విషయంలో మహిళలకి పెద్దపీట వేశామని ఆయన అన్నారు. నమ్ముకున్న వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ,చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, ఓడూరు సతీష్‌రెడ్డి, మేకల కుమార్‌యాదవ్, మేగనూరు వెంకటకృష్ణయ్య, కోట సతీష్‌యాదవ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, జిల్లా రైతు విభాగం కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కొకర్ల మధు యాదవ్, శ్రీధర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నౌసాద్భాషా, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, పొలమ్మ, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వినియోగం పై అవగాహన



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పుతలపట్టు మండలం లోని జెడ్పీ హై స్కూల్‌లో ఈ శుక్రవారం గంజాయి మత్తు ద్రవ్యాల వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుతలపట్టు సీఐ కృష్ణ మోహన్ హాజరైయ్యారు మత్తు పదార్థాల మానవ జీవితం మీద కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులు వివరించారు సీఐ కృష్ణ మోహన్ మాట్లాడుతూ, ఇప్పుడు యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడుతున్నారు. విద్యార్థులు చిన్న వయసులోనే ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతున్నారు. ఇది వారి భవిష్యత్తును నాశనం చేస్తుంది. అందువల్ల గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు మరియు మత్తు పదార్థాల ప్రమా దాలను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని సి ఐ కృష్ణ మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామాలో హార్మోన్ల పై అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కాళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఫెమి-9 సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినిలకు హార్మోన్ల మార్పు, ఆరోగ్య కరమైన జీవనశైలి అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫెమి9 సంస్థ ప్రతినిధి అనంత్ హాజరై విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలన్నారు. శుచికరమైన ఆహారం, ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్స్ సమతుల్యంగా ఉంటాయని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కే జయచంద్ర మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతో పాటు వ్యాయామం, యోగ లాంటి కార్యక్రమాలు అభ్యసనం చేయిస్తున్నామని తెలిపారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ చంద్రకళ, మహిళ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరిపురం ఆదర్శపాఠశాల విద్యార్థులకు శుక్రవారం సరస్వతి మాత సాంఘిక సేవా సమాజం సహకారంతో 50 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పలకలు, రాత పుస్తకాలు, బ్యాగులు, పెన్స్, పెన్సిల్స్ ఏంఈవో హరిప్రసాద్ వర్మ పంపిణి చేశారు.దాతల సాయంను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఏంఈవో యుగంధర్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు, విశ్రాంత ఏంఈవో జయదేవ రాజు,నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షులు జ్యోతిలక్ష్మి విద్యాకమిటి ఛైర్మెన్ చిన్నయ్య, గ్రామస్తులు సురేష్, జయరామరాజు, జ్యోతిలక్ష్మి ఉపాధ్యాయులు సూరలక్ష్మి, సురేష్ పాల్గొన్నారు.



## నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలో 220 కె.వి. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గిరింపేట మిట్టూరు రాంనగర్ కాలనీ బాలాజీ నగర్ ప్రాంతాలతో పాటు తుమ్మింద పాళ్యం, ఐ.ఒ.సి పరిశ్రమ యాదమరి విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు అర్బన్ ఈ ఈ ముని చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సంతపేట, పరిసర ప్రాంతాలైన పై పల్లె, చెర్లోపల్లి, వెంగన పల్లె, మురకంబట్టు, యస్.వి.సెట్ కాలేజి, సీతమ్స్ కాలేజి, అపోలో కాలేజి పరిసర ప్రాంతాలతో పాటు అరగొండ, కొంగారెడ్డిపల్లి పల్లె పరిసర ప్రాంతాలు, మోర్గాన పల్లి,బుడితిరెడ్డి పల్లె, రెడ్డిగుంట పరిసర ప్రాంతములలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని వినియోగదారులు సహకరించాలని కోరారు.



## వేతనాలు చెల్లించాలని ఉపాధి కూలీల మొర

**శాంతిపురం మేజర్ న్యూస్:** ముళ్ళూరు కృష్ణాపురం గ్రామంలో గల జనప చెరువు నందు జరుగుతున్న ఉపాధిహామీ పశువుల నీటి నిర్మాణ కుంట పనులను ఎంపీడీవో పరిశీలించారు. కూలీల పనుల వివరాలపై వాకబు చేసారు. దీనిపై కూలీలు 3 నెలలుగా ఉపాధి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని, దీని కారణముగా కుటుంబ పోషణ కష్టముగా వుందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో స్పందిస్తూ ఉన్నత అధికారులకు ఈ విషయమును తెలిపి, వేతనాలు త్వరగా వచ్చే విధముగా చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి,ఉపాధిహామీ క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.



## చేతిబోర్ల నీటి నాణ్యతను పరిశీలించిన ఎంపీడీఓ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలములోని అన్ని చేతిబోర్ల పనితీరును గతవారం రోజులుగా తనిఖీ చేసినట్లు ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం మండలము నందు గల 116 చేతి బోర్లలో కేవలం 15 బోర్లు మాత్రమే నీటి లభ్యతతో పనిచేస్తున్నాయని మిగిలిన బోర్లలో నీటి లభ్యత లేదని పరిశీలనలో తేలిందని ఎంపీడీవో తెలిపారు. ఈ బోర్లలో నీటి నాణ్యత సక్రమముగా లేదని ఈ నీటిని వాడుకకు మాత్రమే ఉపయోగించాలని, త్రాగునీటికి మరియు ఇతర మానవ అవసరములకు పిఎన్‌డబ్ల్యు స్కీము బోర్ల నీటిని వినియోగించాలని ఎంపీడీవో తెలిపారు. ఫ్రైడే- డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిల్వవుంచిన తొలగించి, నీటి నిల్వ ప్రదేశాలను బాగా ఎండ బెట్టిన తరువాత నీటిని నింపాలని తద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు వర్క్ షాపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్లపై ఉపాధ్యాయులకు విజయవాడ మేరీస్ సెల్లాల్లా కళాశాలలో ఈ నెల 15 నుంచి మూడు రోజు పాటు వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా నుంచి 6 మంది ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ ఎంపికయారు. జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి నోడల్ అధికారి మేఘనాథ్, ఉపాధ్యాయులు దేవదాస్, నారాయణరెడ్డి, సురేంద్ర బాబు, నాగార్జున, సుబ్రమణ్యశర్మ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్

### వైసీపీ నేతలు భూమన. బియ్యపు. సిపాయి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ సమావేశంలో వైసీపీ నేతలు తెలిపారు. కూటమి మేనిఫెస్టో వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రజలకు ఒరిగిందేమీ లేదని తెలిపారు. తల్లికి వందనం అందరికీ ఇవ్వలేదని కొంతమంది తల్లులకు ఇచ్చి మోసం చేశారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఇది చంద్రబాబు. పవన్ కళ్యాణ్. నారా లోకేష్ చేతగానితనం అని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమైన సమావేశం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం. బిజెపి. జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో అమలు కావడంలేదని కూటమి నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని తెలిపారు. కూటమి నేతలో చెప్పే మాటలకు చేసే పనులకు ఏమాత్రం పొంతన లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తలు అందరు ఐక్యంగా ఉద్య మించాలని. చంద్రబాబు నాయుడు మోసాలపై గ్రామాలు సభలు సమావేశాలు నిర్వహించి వైయస్సార్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని తెలి పారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాతోపాటు నా కార్యకర్తలపై 250 కేసులు నమోదు చేశారని. పెట్టిన వారిపై వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్‌లో రాస్తే. నేను నా రక్తంతో రాస్తున్నానని తెలిపారు. ప్రతి కార్యకర్త కష్ట సుఖాల్లో పాలుపంచుకొని వారికి అండగా ఉంటానని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి ప్రతి గ్రామలు నుండి 500 మంది వైయస్సార్ పార్టీ కార్యకర్తలు. నాయకులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమన కరుణాకర్ రెడ్డి. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. వైయస్సార్ పార్టీ నేత ఉన్నాం వాసుదేవా నాయుడు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.





## అద్భుతంగా రాణించిన జిల్లా జట్టు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఏసీఏ జోన్ సీనియర్ మల్టీ డే మ్యాచ్ లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ జట్టు అద్భుతంగా రాణించిందని, ఇదే స్ఫూర్తితో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చోటు దక్కించుకునేందుకు కృషి చేయాలని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) పిలుపునిచ్చారు. జూన్ 28 నుంచి జూలై 12 వరకు అనంతపురం ఆర్డిటి స్టేడియంలో జరిగిన జోన్ డే మ్యాచ్ లలో జిల్లా సీనియర్ జట్టు కడప, కర్నూలు, అనంతపురం జట్టుపై విజయం సాధించి ఛాంపియన్స్‌గా నిలిచారు. ఓ ప్రైవేట్ హోటల్లో శుక్రవారం చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేతలకు ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ జిల్లా క్రికెట్ జట్టు వరుసగా ఛాంపియన్లుగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. క్రికెట్ లో బ్యాటింగ్ తో పాటు బౌలింగ్ కూడా ఎంత ముఖ్యమో ఫీల్డింగ్, క్యాచులు అంతే ముఖ్యమని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు క్రీడలతోపాటు ఫిట్నెస్ డైట్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నేడు పోటీ ప్రపంచంలో క్రికెట్ కు పోటీ ఎక్కువైందని వచ్చిన అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ కార్యదర్శి రవి, కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు మురళి యాదవ్, కోలా హరిప్రసాద్, దివాకర్, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్, రమణ, నరసింహులు, కోచ్ లు సునీల్, చిన్నబాబు, అనిత, చంద్రిక, ఫిజియో మీనా గౌతమ్, సెలెక్టర్ జ్యోతి, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.




## సమిష్టి కృషితోనే స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు

### మునిసిపల్ కార్మికులకు సన్మానం

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగరపాలక అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమిష్టి కృషి, ప్రజాప్రతినిధుల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్2024లో ఉత్తమ ర్యాంకు సాధించడం జరిగిందని మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 ఫలితాల్లో చిత్తూరు నగరపాలక సంస్థ మెరుగైన ర్యాంకులు సాధించడంతో పాటు, మొదటిసారిగా గార్బేజ్ ఫ్రీ సిటీ విభాగంలో స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ సాధించడంతో శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నగరపాలక అధికారులు, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు కేక్ కట్ చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ప్రక్రియ కోసం చేపట్టిన కార్యక్రమాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఎంహెచ్వో డా.లోకేష్ వివరించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 మరింత మెరుగైన ర్యాంకు సాధించడానికి కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాల నిర్వహణను విజయవంతంగా పూర్తి చేసిన కార్యదర్శులు మేస్త్రీలు, కార్మికులను అభినందించారు. అత్యుత్తమంగా పనిచేసిన పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ నిత్యబాబు, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఇన్చార్జి మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, సీఎంఎం వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌తో శ్రీకాళహస్తి సుబ్బయ్య



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని విజయవాడ ఉండవల్లి సొంత గృహంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు మాసారపు. సుబ్బయ్య కలవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించి నందుకు నారా. లోకేష్ బాబుకి మాసారపు. సుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ బాబు కూడా ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులుగా నూతనంగా ఎన్నుకోబడిన. మాసారపు. సుబ్బయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రంలో యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ కావాలని లోకేష్ బాబుని కోరడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి తగు చర్యలు జరుగుతున్నాయి యానాదులు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం అతి త్వరలో యానాదులు కార్పొరేషన్ ఏర్పాటు చేసి యానాదులకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ చింతపూడి రాంబాబును మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీ వయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సర్పంచ్ చింతపూడి రాంబాబు ను,పెళ్లూరు ప్రసాద్‌ను, అనారోగ్యంతో బాధ పడుతున్న మట్టిపాటి చెంగయ్యను వారు పరామర్శించారు.



## తుది జాబితాపై తర్జనభర్జన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఫెర్ఫార్మెన్స్ రివ్యూ పేరుతో నిర్వహించిన ఇంటర్వ్యూలకు సంబంధించి తుది అర్హుల జాబితాను ప్రకటించడంలో వర్సిటీ అధికారులు తర్జన భర్జనలు పడుతున్నారు. ఈసీ సమావేశం నిర్వహించి ఆమోదముద్ర వేసిన తర్వాతనే జాబితా ప్రకటించాలని ఓ అధికారి ఒత్తిడి చేస్తుండగా, జాబితా ప్రకటించిన తర్వాతా వీసీ సమావేశం ఏర్పాటు చేద్దామనే కోణంలో మరో అధికారి ఆలోచిస్తున్నట్లు సమాచారం. దీంతో సోమవారం ఎలాగైనా ఎంపికైన తాత్కాలిక అధ్యాపకుల జాబితాను ఖరారు చేసి ప్రకటించాలని కసరత్తు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా వచ్చే వారంలో అధ్యాపకులు భవితవ్యం తేలనుంది.

## నేషనల్ హైవేలో టిప్పర్ బోల్తా

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బెంగళూరు- తిరుపతి జాతీయ రహదారిలో రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీ లోని రెడ్డి చెరువు వద్ద గురువారం రాత్రి టిప్పర్ బోల్తా పడింది. హైవే పనులు చేస్తున్న ఖాళీ టిప్పర్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఐరన్ పెన్సింగ్ ను ఢీకొని బోల్తా కొట్టింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. అయితే రొంపిచెర్ల పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదు.



## ఎమ్మెల్యే పులివర్తి నానికి మాతృవియోగం

### పులివర్తి నాగరాజ నాయుడు సతీమణి పులివర్తి లక్ష్మీ భారతి మృతి బాధాకరం

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లిగారు పులివర్తి లక్ష్మీ భారతి ఈరోజు శుక్రవారం ఉదయం ఈ లోకాన్ని విడిచి వెళ్ళారు. ఈ వార్త పులివర్తి కుటుంబాన్ని, వారి శ్రేయోభిలాషులను తీవ్ర శోకసంద్రంలో ముంచింది. పులివర్తి లక్ష్మీ భారతి మృతి పులివర్తి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆశీస్సులు, మార్గదర్శకత్వం పులివర్తి నాని విజయ ప్రస్థానంలో ఎంతో కీలక పాత్ర పోషించాయి. ఈ దుఃఖ సమయంలో పులివర్తి కుటుంబానికి మనందరి ప్రగాఢ సానుభూతి తెలియజేద్దాం. లక్ష్మీ భారతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము.



## జీవ రాశుల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యం

### ది అపోలో యూనిర్శిటీలో ప్రాజెక్ట్ డాల్ఫిన్ అవగాహన కార్యక్రమం



**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు అపోలో విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1, 2 ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డాల్ఫిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అంతరించిపోతున్న జాతుల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కబిలన్ అన్నాదురై మాట్లాడుతూ "జీవరాశుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. డాల్ఫిన్‌ల మనుగడ సృష్టిలో సమతుల్యతకు సూచికగా నిలుస్తుంది. ఈ విషయాన్ని యువత గుర్తించి బాధ్యతతో ముందుకు రావాలి" అన్నారు. ఎన్ఎస్-ఎస్ 1, 2 యూనిట్స్ వాలంటీర్లు డాల్ఫిన్‌ల సర్వే నివేదిక, పరిరక్షణ వ్యూహాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, వీడియో ప్రదర్శించ ఇచ్చారు.. అనంతరం డాల్ఫిన్‌ల పరిరక్షణలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇతుమల్లా, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా. హేమాద్రి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు షేక్ జకీర్, గాయత్రి, వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## హెూంమంత్రిని కలిసిన డాక్టర్ పసుపులేటి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మంగళగిరిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను రాష్ట్ర హస్త కళల నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు శ్రీవారి ప్రసాదాలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆయా జిల్లాలలోని ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ కళాకారులకు ఎటువంటి సహాయ చర్యలు తీసుకోవాలో వారు తయారు చేసిన వస్తువుల విలువ పెంచే విధంగా వాటికి అత్యంతమైన స్థానం కల్పించి ఆ వస్తువులకు జిఐ ట్యాగింగ్, క్యూఆర్ కోడ్లు ఏర్పాటు చేసి పెరిగే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చర్చించి త్వరలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటిస్తామని మంత్రికి వివరించారు.



## నేడు ఆప్షన్ల మార్పుకు అవకాశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీఈఏఎమ్సెట్-2025కు సంబంధించి కౌన్సిలింగ్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఈనెల 13 నుంచి కొనసాగిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. దీంతో శనివారం ఒక రోజు మాత్రమే ఆప్షన్ల మార్పుకు అవకాశం ఇచ్చారు. 22వ తేదీన విద్యార్థులకు ర్యాంకులు, రిజర్వేషన్ల ప్రాతిపధికన సీట్లు కేటాయింపు చేయనున్నారు.

## ముఖ్యమంత్రి ఫోటోకి పాలాభిషేకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు 6.8 ఎకరాల భూమిని మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇందుకు కృతజ్ఞత తెలుపుతూ కుప్పంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, శ్వేత దీప గ్యాస్ ఏజెన్సీస్ అజిత్, ప్రమోద్, గిరిధర్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీజీ, ఎడ్ సెట్ కౌన్సిలింగ్ కోసం ఎదురుచూపులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్:** ఏపీపీజీసెట్, ఏపీఎడ్ సెట్-2025 ఫలితాలు విడుదలై దాదాపు నెలరోజులు గుడుస్తున్నా ఉన్నత విద్యా మండలి కౌన్సిలింగ్ ప్రక్రియపై దృష్టి సారించకపోవడంపై విద్యార్థులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. ఎస్వీయూ పరిధిలో ఏపీపీజీసెట్లో సుమారు 6వేలమంది విద్యార్థులు అర్హత సాధించి అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఎదురు చూస్తున్నారు. అలాగే ఎడ్సెట్ పరీక్షలో 3వేల మంది విద్యార్థులు అర్హత సాధించి బీఈడీ అడ్మిషన్ల కోసం వేచిచూస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ప్రవేశ ప్రక్రియపై అడుగు ముందుకు పడకపోవడంపై విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

## ఓపీఎస్‌ను అమలు చేయాలి

### కలెక్టరేట్ ఎదుట 2003 ఉపాధ్యాయ ఫోరం ధర్నా

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ 2003 ఉపాధ్యాయ ఫోరం నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా 2003లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. 2003 ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్లు బోడె మోహన్ యాదవ్, ఢిల్లీ ప్రకాష్, మధు, శ్రీధర్, కోదండ రెడ్డి వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా 2003లో బాధ్యతలు స్వీకరించిన వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేయడం అత్యంత దారుణం అన్నారు. జీవో నెంబర్ 57 వెంటనే అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 57 ప్రకారం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల విషయంలో మెలిక పెట్టడం సరికాదన్నారు. 2003 నుండి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. 2003 ఉపాధ్యాయుల పోరాటానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మణికంఠ, ఎస్ టి యు నాయకులు గంటా మోహన్, మదన్మోహన్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవి రమణ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

